


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 43 | గురువారం 25 - 9 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 43 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 25 THURSDAY SEPTEMBER 2025 | PAGES : 8 | Rs :2-00


## సింగిల్ మార్కెట్లపై ఆధారపడటం తగ్గించాలి - జైశంకర్



న్యూఢిల్లీ : ప్రపంచ దేశాలపై సుంకాలతో అమెరికా విరుచుకుపడుతుండటం, మార్కెట్లు అనిశ్చితులకు గురవుతున్న వేళ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు.సరఫరా గొలుసును సుస్థిరపరచుకోవడం ద్వారా సింగిల్ మార్కెట్, ఒకే సరఫరాదారుపై ఆధారపడటం తగ్గించుకోవాలని గ్లోబల్ సౌత్ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఐరాస సాధారణ సభ 80వ సెషన్‌లో భాగంగా భావసారూప్యత కలిగిన దక్షిణాది దేశాల ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు."పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్న సమయంలో మనం సమావేశం అయ్యాం. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. మహమ్మారి నుంచి తేరుకోక ముందే ఉక్రెయిన్, గాజా యుద్ధాలు మొదలు ప్రతికూల వాతావరణ సంఘటనలు, అస్థిర వాణిజ్యం.. పెట్టుబడుల ప్రవాహం, వడ్డీ రేట్లలో అనిశ్చితితోపాటు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అజెండాలో గణనీయ క్షీణత కనిపించడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాం" అని జైశంకర్ పేర్కొన్నారు.ఈ స్థాయిలో ఆందోళనలు, ప్రమాదాలు ముంచుకొస్తున్న నేపథ్యంలో గ్లోబల్ సౌత్ దేశాలు బహుపాక్షికత వైపు చూడడం సహజమేనని అన్నారు. దురదృష్టవశాత్తు ఇక్కడ కూడా నిరాశాజనకంగా కనిపిస్తోందని, బహుపాక్షికత అనే భావనపై దాడులు, అంతర్జాతీయ సంస్థలు అసమర్థంగా మారడం లేదా వనరుల కొరతను ఎదుర్కోవడం సమస్యలను మరింత పెంచుతున్నాయన్నారు.

## జగన్ డిజిటల్ బుక్ లాంఛ్, ఎన్నికలకు సిద్ధం

# ఇక పోరాటమే..!




అమరావతి: మాజీ సీఎం జగన్ కీలక ప్రకటన చేసారు. పార్టీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ ఆవిష్కరించారు. రెడ్ బుక్ పేరుతో వైసీపీ కేడర్ ను వేధిస్తున్నారని.. వీరికి అండగా నిలిచేందుకు డిజిటల్ బుక్ తీసుకొస్తున్నట్లు జగన్ వెల్లడించారు. వేధింపులు.. అన్యాయానికి గురవుతున్న వారు ఫిర్యాదు చేసేందుకు క్యూ ఆర్ కోడ్ తో పాటుగా ప్రత్యేకంగా ఫోన్ నెంబర్ కేటాయించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాల పైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తాను ఇక పోరుబాటలో పాల్గొంటానని.. ప్రజల్లోనే ఉంటానని జగన్ వెల్లడించారు.పార్టీ నేతల భేటీలో జగన్ కీలక అంశాలను ప్రస్తావించారు. అయిదేళ్ల కాలంలో వైసీపీ చేసిన అప్పు కూటమి ప్రభుత్వం 16 నెలలోనే చేసిందని చెప్పారు. వైసీపీ హయాంలో చేసిన బడులు, ఆస్పత్రుల నాడు నేడు కూటమి నేతలు గాలికి వదిలేసారని చెప్పుకొచ్చారు. ఏ ఎన్నికలు వచ్చినా కేడర్.. నేతలు సిద్దంగా ఉండాలని జగన్ నిర్దేశించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ మోసాల ను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. ప్రభుత్వం చేయకూడని పనులు అన్నీ చేస్తుందని జగన్ వ్యాఖ్యానించారు. ఇసుక దోచుకుంటున్నారని జగన్ విమర్శించారు. బెల్టు షాపుల పేరుతో ప్రతీ గ్రామంలో వేలం ద్వారా కేటాయింపులు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యా రంగాన్ని తమ మద్దతు దారుల కార్పోరేట్ విద్యా సంస్థలకు అప్పగిస్తున్నారని జగన్ ఫైర్ అయ్యారు.పార్టీలోని అన్ని కమిటీలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జగన్ నిర్దేశించారు. అమరావతికి లక్ష కోట్లు ఖర్చు చేస్తున్న చంద్రబాబు.. మెడికల్ కాలేజీలకు అయిదు వేల కోట్లు ఖర్చు చేయలేరా అంటూ జగన్ నిలదీసారు. సంపద సృష్టిస్తానని చెప్పి.. సంపద దోచేస్తున్నారని మండిపడ్డారు. డిజిటల్ బుక్ ఆవిష్కరించిన జగన్.. ఇక నుంచి పార్టీ కార్యకర్తలు ఎవరు ఇబ్బంది పడుతున్నా దీని ద్వారా పార్టీ నాయకత్వానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. రెడ్ బుక్ ద్వారా వైసీపీ శ్రేణులను వేధించిన వారిని వదిలేని లేదని జగన్ తేల్చి చెప్పారు. రిటైర్ అయిన వారిని వదలేది లేదని ఇప్పటికే తేల్చి చెప్పామని జగన్ గుర్తు చేసారు. కార్యకర్తలను వేధించిన వారిని వదిలేది లేదని జగన్ మరోసారి స్పష్టం చేసారు.16 నెలల కూటమి ప్రభుత్వ వైఫల్యాల పై పోరాటాలకు సిద్దం కావాలని జగన్ పిలుపునిచ్చారు. ఎవరిపైన అక్రమ కేసులు పెట్టి వేధించినా పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. మెడికల్ కాలేజీలపై ఉద్యమించాలని జగన్ నిర్దేశించారు. అదే విధంగా యూరియా కొరత పై ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏనాడు యూరియా కొరత రాలేదని గుర్తు చేసారు. డిసెంబర్ 15 నాటికి అన్ని కమిటీల నియామకం పూర్తి చేయాలని స్పష్టం చేసారు. తాను ఇక నిరసనల్లో పాల్గొంటానని జగన్ కీలక ప్రకటించారు.

## జైలు నుంచి బయటకు వచ్చి 12 ఏళ్లయినందుకు..

# జగన్ సమావేశమా?: మంత్రి గొట్టిపాటి



అమరావతి: అవినీతి కేసుల్లో జైలుకెళ్లి బయటకు వచ్చి 12 ఏళ్లు అయినం దున ఇవాళ వైకాపా అధ్య క్షుడు జగన్ విస్తృత స్థాయి సమావేశం పెట్టు కున్నట్లున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎ ద్దేవా చేశారు.నాటి అవినీతి కుంభకోణాల్లో జైలుకెళ్లి వచ్చి నందుకు బహుశా వేడుకలు చేసుకుంటారేమో అని వ్యా ఖ్యానించారు. అమరావతిలో సీఆర్డీఏ భవన నిర్మాణ పను లను ఆయన పరిశీలించారు.సీఆర్డీఏ భవనంలో విద్యుత్ సంబంధిత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రేపటికల్లా పూర్తవుతాయని అధికారులు తెలిపారు. పరిపాలనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్ ఇచ్చేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. జగన్ 5 ఏళ్లు విధ్వంసం చేయకుండా ఉంటే అమరావతిలో ఇప్పటికే సకల సౌకర్యాలు ఏర్పడేవని పేర్కొన్నారు. రైతులు చేసిన భూ త్యాగం మరువలేమని.. వారికిచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని స్పష్టం చేశారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వలేదన్నారు.

## ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన..

# జాలర్ల సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం



అమరావతి: కాకినాడ జిల్లా ఉప్పాడ ప్రాంతంలో మత్స్యకారులు చేపట్టిన ఆందోళనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఫార్మా కంపెనీల నుంచి వెలువడుతున్న రసాయన వ్యర్థాల వల్ల సముద్రం కలుషితమై తమ జీవనోపాధి దెబ్బతింటోందని ఆరోపిస్తూ జాలర్లు చేస్తున్న నిరసన రెండో రోజుకు చేరిన నేపథ్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమస్య పరిష్కారానికి కీలక చర్యలు చేపట్టారు. ఈ విషయంపై సమగ్ర అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలు సూచించేందుకు ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.బుధవారం ఈ మేరకు పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల కారణంగా తాను నేరుగా రాలేకపోతున్నప్పటికీ, మత్స్యకారుల సమస్యలను సోమవారం నుంచే జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నానని తెలిపారు. ఫార్మా పరిశ్రమల వల్ల జాలర్ల కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, వారి ఆవేదనను తాను అర్థం చేసుకోగలనని అన్నారు.సమస్య పరిష్కారం కోసం కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, మత్స్య, రెవెన్యూ శాఖల ఉన్నతా ధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో పాటు మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చే యనున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడిం చారు. ఈ కమిటీ కేవలం సమస్యల పరిష్కారానికే కాకుండా, తీరప్రాంత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, జాలర్ల జీవనోపాధి మెరుగుపరచడం, నష్టపరిహారం అంచనా వంటి అంశాలపై కూడా దృష్టి సారిస్తుందని వివరించారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.కమిటీ నివేదిక కోసం ఎదురు చూడకుండా తక్షణమే చేపట్టాల్సిన చర్యలను ఇప్పటికే గుర్తించామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ వద్ద మరణించిన 18 మంది మత్స్యకారుల కుటుంబాలకు బీమా మొత్తాలు, దెబ్బతిన్న పడవలకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే, మచిలీపట్నం, అంతర్వేది వంటి ప్రాంతాల్లో మత్స్యకారులకు వేట అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే తాను స్వయంగా ఉప్పాడ వచ్చి మత్స్యకారులతో కూర్చుని అన్ని విషయాలపై చర్చిస్తానని హామీ ఇచ్చారు.మరోవైపు, బుధవారం కూడా ఉప్పాడలో వందలాది మంది మత్స్యకారులు తమ కుటుంబాలతో కలిసి ధర్నా కొనసాగించారు. ఉప్పాడ-కాకినాడ-పిఠాపురం రహదారిపై రాస్తారోకో నిర్వహించి తమ నిరసన తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.1.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాగిలి నిరసన స్థలాన్ని సందర్శించి, మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటు చేయబోయే కమిటీలో మత్స్యకార ప్రతినిధులకు చోటు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## కైకలూరు నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యం పక్కదారి: మంత్రి నాదెండ్ల



అమరావతి: పౌరసరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు నిర్వహించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాకినాడ పోర్టులో 3, విశాఖలో 3, నెల్లూరులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కైకలూరు ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప..

# అత్యవసర విచారణపై 'సుప్రీం' కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వెల్లడించింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది.బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టు ను కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు.అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీసు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా 15% వృద్ధిరేటు సాధించాలి.... జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



రాయల్ జుర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 24: స్వర్ణాంధ్ర సాధన లక్ష్యాలలో భాగంగా జిల్లా స్థూల ఉత్పత్తి పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర పి4 కి పర్ఫామెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళిక శాఖ అధికారులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లా స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం, ఆక్వారంగాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ చెప్పారు. తలసరి ఆదాయం అన్ని జిల్లాలతో పోలిస్తూ బాపట్ల జిల్లా 15వ స్థానంలో ఉండగా మూడో స్థానానికి చేరేలా అధికారులతో కృషి చేయాలన్నారు. స్థూల ఉత్పత్తి పెరగడం ద్వారానే బాపట్ల జిల్లా అభివృద్ధి బాటలో పురోగతి సాధిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా అధికారులు కష్టపడి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా 15% వృద్ధిరేటు సాధించాలన్నారు. బాపట్ల జిల్లా విజన్ ప్లాన్ పక్కాగా ఉండాలని చెప్పారు. స్వర్ణాంధ్రలో నిర్దేశించిన ఐదు అంశాలలో వృద్ధి సాధనకు చక్కని ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. జిల్లా స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ, ఆక్వారంగాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయన్నారు. పాడి పరిశ్రమ, పారిశ్రామిక, నిర్మాణ రంగాలలో ఉత్పత్తి రంగం సింహభాగం పోషిస్తుందన్నారు. సేవల రంగాలలో రియల్ ఎస్టేట్ అదే స్థాయిలో ముందుకు వెళుతుందన్నారు. స్థూలంగా జి డి పి లో వ్యవసాయం అనుబంధ రంగాలు 58% వృద్ధిరేటు సాధించగా, పారిశ్రామిక రంగం 13%, మిగిలినవి సేవా రంగాల పరిధిలో అభివృద్ధి వైపు నడుస్తున్నాయన్నారు. పురోగతి సాధించే దిశగా అధికారులు చిత్త శుద్ధితో, అవగాహన పెంచుకొని పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేమ్ రాజు, ప్రణాళిక విభాగం నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్
- పంచాయతీ శాఖ అధికారులు ఛాలెంజ్ గా పని చేయాలి
- 461 పంచాయతీలు పరిశుభ్రతకు దర్పంలా ఉండాలి
- చెత్త సంపద కేంద్రాలను ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలి



రాయల్ జుర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 24: స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు బాపట్ల జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల నిర్వహణపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామాలే అభివృద్ధికి పట్టుకొమ్మలు లాంటివని, వాటిని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. పంచాయతీ శాఖ అధికారులు ఛాలెంజ్ గా పని చేయాలన్నారు. 461 పంచాయతీలు పరిశుభ్రతకు దర్పంలా ఉండాలన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యంతో యంత్రాంగం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. పంచాయతీ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లిప్తంగా ఉండరాదని సూచించారు. చెత్త సంపద కేంద్రాలను ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మీరు చేసిన పనిని స్వచ్ఛతాహి సేవా పోర్టల్ లో నిక్షిప్తం చేయాలన్నారు. పబ్లిక్ ప్రాంతాలలో చెత్త కనిపించరాదన్నారు. జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కారంచేడు, ఇంకొల్లు, అద్దంకి, రేపల్లె, వేటపాలెం మండలాలలో పారిశుధ్య కార్యక్రమాలు మరింత అధికంగా జరగాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, వినియోగం లేకుండా చూడాలన్నారు. చెత్త సంపద కేంద్రాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను పద్ధతి ప్రకారం తొలగించాలని పలు సూచనలు చేశారు. అధికారులంతా సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, డిపిఒ ప్రభాకర్ రావు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగిన తరువాత పడే బాధకన్నా - ముందస్తు జాగ్రత్తలు మిన్నా: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

- సాధారణ తనిఖీలలో భాగంగా భట్టిప్రోలు, కొల్లూరు పోలీస్ స్టేషన్ లను పరిశీలించిన ఎస్.పి
- వృత్తిపట్ల నిబద్ధతతో ఉంటూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి



రాయల్ జుర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 24: ప్రమాదం జరిగిన తరువాత బాధపడే కంటే ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకునే ఉద్దేశంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ భట్టిప్రోలు, కొల్లూరు పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఎస్.హెచ్.ఓ, రైటర్, కంప్యూటర్, లాకప్స్, సిబ్బంది విశ్రాంతి, రికార్డ్స్ భద్రపరుచు గదులను, రిసెప్షన్ కౌంటర్, మహిళ హెల్ప్ డస్క్ లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. స్టేషన్ పరిసరాలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారు నిర్వహిస్తున్న విధులు, ఎప్పటి నుండి స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు, శాఖ పరంగా వారికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వృత్తిపట్ల నిబద్ధతతో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ మ్యాప్ ను పరిశీలిస్తూ ఏ ప్రదేశాలలో ఏటువంటి నేరాల ఎక్కువగా జరిగాయి, వాటిని కట్టడి చేయడానికి ఆ ప్రాంతాలలో తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల గురించి ఆరా తీశారు. వరద ప్రవాహం పెరిగితే లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షితమైన ప్రదేశాలకు వేగవంతంగా తరలించేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా భట్టిప్రోలు, కొల్లూరు పోలీస్ స్టేషన్ లను పరిశీలించడం జరిగిందన్నారు. గతంలో కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలంలోని కృష్ణా నది పరివాహక లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురవడం జరిగిందన్నారు. ఈ నెల 26 27 తేదీలలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని, కృష్ణానది ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంటుందనే సమాచారం మేరకు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేసి వారిని సురక్షితమైన ప్రదేశాలకు తరలించేందుకు పోలీస్ శాఖ పరంగా తగిన ముందస్తు చర్యలను తీసుకుంటున్నా మన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఇతర ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎక్కడైనా లో లెవెల్ బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహిస్తే అక్కడ తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఆ బ్రిడ్జిలపై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తే రాకపోకలను



నిలుపుదల చేసి ప్రత్యామ్నాయ మార్గాలలో వాహనాలను మళ్లించడం జరుగుతుందన్నారు. కరకట్ట బలహీనంగా ఉన్న ప్రదేశాలలో ఇతర ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ తగిన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏక్కడ కూడా ఏటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. లో లెవెల్ బ్రిడ్జిలపై నుండి వరద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలకు తెలిపారు. వాగులు వంకలు నదులలో వరద ఉధృతంగా ప్రవహించే సమయంలో వాటిలో దిగేందుకు ఎవరు ప్రయత్నించవద్దని సూచించారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వలన, ఓవర్లోడ్ తో వాహనాలు నడపడం వలన సంభవించే రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం మరణాలు



సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం మరణిస్తున్న వారిలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు ఉన్నారన్నారు. దీనికి ప్రధాన కారణం వారు హెల్మెట్ ధరించకపోవడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను కట్టడం చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పరిమితికి మించి వేగంతో ప్రయాణించే వాహనదారులకు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారికి, ఓవర్ లోడ్ తో ప్రయాణించే వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వారి వాహనాలకు చలాన్ లు విధించడం జరుగుతుందన్నారు. ప్రమాదం జరినతరువాత బాధపడేకంటే ప్రమాదం జరగకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి ఏ.శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, వేమూరు సిఐ పి.వి.ఆంజనేయులు, ఇతర పోలీస్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుడైన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంభానికి 1,00,000/- అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్...



రాయల్ జుర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 24: పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ భరోసా కల్పించారు. వారి సమస్యల పరిష్కరానికి ఎల్లవేళల సిద్ధంగా ఉంటామని తెలిపారు. బాపట్ల జిల్లా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించే ఏఆర్.హెచ్.సి 2208 కె.శ్రీనివాసరావు ఇటీవల 20.05.2025 న గుండెపోటుతో మరణించారు. అయన సతీమణి సంతోష మాధురి కి రూ.1,00,000/- అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్ ను బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావు సతీమణి సంతోష మాధురి తో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య వచ్చిన, ఏ సహాయం కావాలన్నా తక్షణం స్పందించి సహాయం అందించడానికి పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డీపీఓ బి.సెక్షన్ సూపరెంట్ కే.రాధ, వెల్ఫేయిర్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్ లు పాల్గొన్నారు.

# కృష్ణనది నీటి ప్రవాహం లో రోజురోజుకు పెరుగుతుంది- ఆఫీసర్స్ బీ ఎలర్ట్

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్




రాయల్ జుర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 24: కృష్ణా నదిలో రోజురోజుకు నీటి ప్రభావం పెరుగుతుందని అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రేపల్లె డివిజన్ పరిధిలోని కృష్ణనది నీటి ప్రవాహం పై తీసుకోవలసిన చర్యల కు సంబంధించి రెవిన్యూ డివిజన్ పరిధిలోని అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణా నదిలో రోజురోజుకు నీటి ప్రవాహం పెరుగుతుందని అధికారులందరు సిద్ధంగా ఉండాలన్నారు.లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజల ను సురక్షత ప్రాంతంలో ఉండడానికి 25 రిహేబిటేషన్ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని, రీహేబిటేషన్ కేంద్రాలకు డిఆర్డీఏ పి డి.లవన్న ఇంచార్జి గా ఉన్నారని తెలిపారు. రీ హెబిటేషన్ కేంద్రానికి వి ఆర్ ఓ,విఆర్ ఏ, అంగన్వాడీ వర్కర్, మహిళా పోలీస్, డిజిటల్ అసిస్టెంట్ లు,ఏ యన్ ఎం లతో టీం వాట్సాప్ గ్రూప్ చేయాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు. త్రాగునీరు, మందులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రీహెబిటేషన్ కేంద్రానికి డిప్యూటీ ఎంపీడీఓ ను ఇంచార్జి గా నియమించాలని, రీహెబిటేషన్ కేంద్ర పరిధిలోని గ్రామస్తుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఇంచార్జిలను ఆదేశించారు. రీహెబిటేషన్ కేంద్రాల మేనేజ్మెంట్ మరియు ప్రజల సహాయ సహకారాలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 28 హెబిటేషన్స్ పరిధిలో ఉన్న ఎఫ్ పి షాప్ డీలర్లను వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసుకోవాలని డిఎస్ఓని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు జిల్లా మత్స్య శాఖ అధికారితో సమన్వయం చేసుకొని,లైఫ్ జాకిట్స్,రోప్స్,(తాళ్ళు) అన్ని పరికరాలు సింద్దంగా ఉండాలని జిల్లా అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. రీహెబిటేషన్ తో పాటు హెబిటేషన్ పరిధిలోని ఉన్న అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారులు ఉండడానికి రీహెబిటేషన్ పరిధిలో ఎత్తైన ప్రాంతంలో దృఢమైన భవనాన్ని విఆర్ ఓ లు గుర్తించి తహశీల్దార్లుకు తెలియజేయాలని, తహశీల్దార్లు పరిశీలించి నివేదికను ఆర్డీఓ కు అందజేయాలని తహశీల్దార్లు ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి,పి డి డిఆర్డీఏ లవన్న,మండల తహశీల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# అరవింద వారిధి వద్ద కృష్ణానది ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



రాయల్ జుర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 24: రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని కొల్లూరు, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణానది పరివాహక ప్రాంతంలోని వరద ముంపునకు గురవ్వడానికి అవకాశం ఉన్న లోతట్టు ప్రదేశాలను బుధవారం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ స్వయంగా పరిశీలించారు. కొల్లూరు మండలంలోని అరవింద వారిది వద్ద కృష్ణానది ప్రవాహాన్ని, ధోనేపూడి, పోతార్లంక మధ్య నున్న చిన్నరేవు



లోలెవల్ బ్రిడ్జి పై నుండి వరద నీటి ప్రవాహాన్ని అక్కడ పోలీస్ అధికారులు తీసుకున్న చర్యలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అక్కడ పరిస్థితుల గురించి పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26, 27 తేదీలలో రాష్ట్రంలో అధిక వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. దానితోపాటు కృష్ణానది ప్రవాహ ఉధృతి కూడా పెరిగే అవకాశం అధికంగా ఉందన్నారు. వాటిని దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ పరంగా తగిన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి వరద ఉధృతి పెరిగే సమయంలో ప్రభుత్వం సూచించిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి ఏ.శ్రీనివాసరావు, ఎస్బి సిఐ జి.నారాయణ, వేమూరు సిఐ పి.వి.ఆంజనేయులు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# ఏపీలో రేషన్ కార్డులు ఉన్నవారికి పండగే..

## షాపులు రోజంతా ఓపెన్, తక్కువ ధరకే బియ్యం సహా ఆ సరుకులు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ షాపుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ షాపులు రోజంతా తెరిచి ఉంచనున్నారు. వాటిని మినీమాల్స్‌గా మార్చి నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులో ఉంచనున్నారు. ప్రస్తుతం నెలలో కొన్ని రోజులు మాత్రమే రేషన్ పంపిణీ చేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తొలి దశలో ఒక్కో నగరంలో 15 చొప్పున 75 షాపులను ఎంపిక చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ షాపులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది.. పౌరసరఫరాల వ్యవస్థలో మార్పులు చేస్తోంది. ఇప్పటికే స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేయగా.. తాజాగా రోజంతా రేషన్ సరఫరా చేసే కొత్త విధానం తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు రేషన్ షాపుల్ని మినీమాల్స్‌గా మారుస్తున్నారు. ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో నెలలో 1 నుంచి 15 వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 వరకు బియ్యం, ఇతర వస్తువులు ఇస్తున్నారు. అయితే కొందరు డీలర్లు షాపులు సరిగా తెరవడం లేదు. ఒకవేళ తెరిచినా సమయానికి తెరవడం లేదు. దీని వల్ల లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. అందుకే రోజంతా షాపులు ఓపెన్ చేసి (సుమారు 12 గంటలు) ఉంచుతారు. ప్రజలకు ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ తీసుకోవచ్చు.మినీమాల్స్‌లో నిత్యావసర వస్తువులను సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు అధికారులు. జాతీయ వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ, గిరిజన కార్పొరేషన్ నుంచి నిత్యావసర వస్తువులను షాపులకు సరఫరా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వస్తువులను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా లేదా డీలర్లే కొనుగోలు చేస్తారా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. రేషన్ లబ్ధిదారులకు రాయితీ ఉంటుందా లేదా అనే దానిపై కూడా స్పష్టత రావాల్సి ఉంది.ఏపీ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఒక్కో నగరంలో 15 చొప్పున 75 రేషన్ షాపుల్ని అధికారులు ఎంపిక చేస్తున్నారు. ఈ ప్రక్రియ ఈ వారంలోనే పూర్తవుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం రేషన్ డీలర్లు రోజులో కొంత సమయం మాత్రమే షాపుల్లో ఉంటూ.. మిగతా సమయంలో ఇతర పనులు చేసుకునేవారు. మినీమాల్స్ విధానంలో వారు రోజంతా అక్కడే అందుబాటులో ఉంటారు. రేషన్ డీలర్లు నష్టపోకుండా ఉపాధి పొందేలా మినీమాల్స్‌లో అన్నిరకాల నిత్యావసరాలు అందుబాటులో ఉంటాయి. ఏపీ ప్రభుత్వం రేషన్ షాపు రోజంతా ఓపెన్ చేసి ఉంచడంతో పాటుగా మినీ మాల్స్‌గా మార్చాలన్న ఆలోచన ఏ మేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# 'నో అంకుల్, ఓన్లీ బాలయ్య'.. ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర సన్నివేశం



అమరావతి : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో సందడి చేశారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు, ఎమ్మెల్యేలతో ముచ్చటించారు. అఖండ-2 సినిమా డిసెంబర్ 5న విడుదల వుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ ఆశీర్వాదం కోరగా, 'ఓన్లీ బాలయ్య' అంటూ నవ్వులు పూయించారు. మంత్రి సంధ్యారాణి అరకు కాఫీ ప్రమోషన్ గురించి అభ్యర్థించగా బాలకృష్ణ సానుకూలంగా స్పందించారు. మంత్రి లోకేష్ కూడా బాలకృష్ణను పలకరించారు. ఆర్డీటీ రెన్యువల్ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సవిత తెలిపారు.హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీకి హాజరయ్యారు.. అసెంబ్లీ లాబీలో సందడి చేశారు. ముందుగా ఆయన స్పీకర్ అయ్యన్నపాత్రుడిని ఛాంబర్‌కు వెళ్లి కలిసి మాట్లాడారు.. ఆ తరువాత టీడీఎల్పీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయనతో ముచ్చటించారు.. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కూడా బాలకృష్ణతో మాట్లాడారు. అఖండ-2 సినిమా గురించి ఆరా తీయగా.. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమా ఈ నెల 25వ తేదీన వస్తోందని గుర్తు చేశారు. అఖండ-2 డిసెంబర్ 5న విడుదలవుతుందని చెప్పారు.నందమూరి బాలయ్య టీడీఎల్పీ కార్యాలయానికి వచ్చిన సమయంలో ఆసక్తికర సన్నివేశం కనిపించింది. బాలయ్యను మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పలకరించారు.. ఆయనతో ఫొటోలు దిగారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ బాలయ్య ఆశీర్వాదం తీసుకున్నారు. 'నేను తొలిసారి శాసనమండలికి వచ్చాను.. నన్ను ఆశీర్వదించండి అంకుల్' అన్నారు గ్రీష్మ. వెంటనే బాలయ్య నవ్వుతూ.. 'నో అకుంల్.. ఓన్లీ బాలయ్య' అన్నారు. దీంతో అందరూ నవ్వేశారు.బాలయ్య మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడిన సమయంలో.. మంత్రి సంధ్యారాణి అరకు కాఫీ గురించి బాలయ్య దగ్గర ప్రస్తావించారు. 'అరకు కాఫీకు మీరు ప్రమోషన్ చేస్తే గిరిజనులకు ఉపయోగపడుతుంది అని మంత్రి చెప్పారు. బాలకృష్ణ కూడా సానుకూలంగా స్పందించారు.. తప్పకుండా చేద్దామన్నారు. మరోవైపు నందమూరి బాలకృష్ణ టీడీఎల్పీలో ఉన్న సమయంలో మంత్రి నారా లోకేష్ అక్కడకి వచ్చి పలకరించారు. అనంతరం అందరూ మళ్లీ సభ ప్రారంభంకాగానే లోపలికి వెళ్లిపోయారు.ఆర్జీటి అంశంపై మంత్రులు, ఎమ్మెల్యేల క్లారిటీరాయలసీమ అభివృద్ధిలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు మంత్రి సవిత. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్డీటీ ఎంతో కృషి చేస్తోంది అన్నారు. ఆర్డీటీ సేవలను కొనసాగించేందుకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. దీనిపై వైఎస్సార్‌సీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందన్నారు. ఆర్డీటీ అనంతపురం జిల్లా అభివృద్ధికి వందేళ్లుగా సహాయపడుతోందన్నారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ కోసం కేంద్ర మంత్రులను కలుస్తామన్నారు. మంత్రి లోకేష్ ప్రధానితో మాట్లాడి ఆర్డీటీ రెన్యువల్ చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ సానా సతీష్‌కు అప్పగించారన్నారు. ఆర్డీటీ రెన్యువల్ సాధిస్తామని, రాయలసీమ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆర్జీటీ రెన్యువల్ కావడం ఖామని ధీమాను వ్యక్తం చేశారు అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు. ఎవరికీ అపోహలు అసరం లేదని.. తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని నేతలు కోరారు.

# ఆ ప్రాంత వాసుల కష్టాలు తీరినట్లే..


## రూ.1,430 కోట్లతో 352 వంతెనలు పునర్నిర్మాణం



అమరావతి :రాష్ట్రంలో శిథిలమైన వంతెనల పునర్నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1,430 కోట్లు కేటాయించేందుకు సిద్ధం అవుతోంది. అసెంబ్లీ వేదికగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ ప్రకటన చేశారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1,032 కోట్లతో రోడ్లను బాగు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 352 బ్రిడ్జిల పునర్నిర్మాణానికి నిధులు కోరినట్లు ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో శిథిలమైన వంతెనలను పునర్నిర్మించడానికి సిద్ధం అవుతోంది. దీని కోసం రూ.1,430 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ.1,032 కోట్లతో రోడ్లను బాగు చేసిందని తెలిపారు. అలానే రాష్ట్రంలో సుమారు 352 బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరుకున్నాయని.. వాటి పునర్నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరినట్లు ఆయన వెల్లడించారు.గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ పాలన 5 ఏళ్లలో ఏపీలో రోడ్లు, వంతెనల నిర్వహణ సరిగా లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చాలా రోడ్లను బాగు చేశామని చెప్పుకొచ్చారు. వర్షాలు తగ్గిన తర్వాత మిగిలిన పాడైన రోడ్లను బాగు చేస్తామని తెలిపారు. న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రాజెక్ట్‌లో రాష్ట్ర వాటా చెల్లించి ఉంటే, ఇప్పటికే చాలా రోడ్లు విస్తరించి ఉండేవన్నారు. దీనిలో భాగంగా ఏపీ వాటా కింద రాష్ట్రానికి రూ.1,920 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఆ మొత్తాన్ని సకాలంలో రాష్ట్రానికి చెల్లించే ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో 2,528 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ జరిగేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రహదారుల అభివృద్ధి పనుల కోసం బ్యాంకుల నుండి నిధులు తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ, గతంలో రోడ్ల కోసం జనసేన తరపున పోరాటాలు చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రోడ్లు నిర్మించకపోవడంతో ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన తెలిపారు. భీమవరం ఎమ్మెల్యే పి.ఆంజనేయులు మాట్లాడుతూ.. భీమవరంలో నిర్మించిన మూడు వంతెనలకు 14 ఏళ్లుగా అప్రోచ్‌లు లేవని, వెంటనే ఆ పనులు చేయాలని కోరారు.తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రోడ్లకు రూ.10 కోట్లు మంజూరు చేసినా కాంట్రాక్టర్ పనులు చేయడం లేదని తెలిపారు. పైగా పాత బకాయిలు చెల్లిస్తేనే పనులు చేస్తానని.. కాదని తనను ఒత్తిడి చేస్తే ఆత్మహత్య చేసుకుంటాను అని బెదిరిస్తున్నాడని చెప్పుకొచ్చారు.పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ.. తమ నియోజకవర్గాల్లో ఎప్పుడో బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెనలు ప్రస్తుతం కూలిపోయేలా ఉన్నాయని తెలిపారు. వాటి స్థానంలో కొత్తవి నిర్మించాలని కోరారు. అలానే కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గంలో చేపల చెరువుల వద్దకు లారీలు పెద్ద ఎత్తున రాకపోకలు సాగిస్తుండటం వల్ల ఆ మార్గాల్లో రోడ్లు పాడయ్యాయని.. వాటిని బాగు చేయడం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

# ఏపీలో కొత్త నేషనల్ హైవే రూ.1500 కోట్లతో..

## ఈ రూట్‌లో ఆ పోర్ట్ వరకు, ఆ రెండు జిల్లాల దశ తిరిగింది




అమరావతి : గుంటూరు నుంచి నిజాంపట్నం పోర్టుకు జాతీయ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయి. ఈ హైవే గుంటూరును తీర ప్రాంతానికి కలుపుతూ ఆక్వా ఉత్పత్తుల రవాణాకు సులువుగా ఉంటుంది. సుమారు రూ.1400 కోట్ల నుంచి రూ.1500 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ రహదారి కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి 16కు కలుస్తుంది. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పూర్తయితే ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో మరో నేషనల్ హైవేకు ప్రతిపాదన వచ్చింది. గుంటూరు నుంచి నిజాంపట్నం పోర్టుకు వెళ్ళడానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రతిపాదించింది. ఈ హైవేతో ఆక్వా ఉత్పత్తులు త్వరగా రవాణా అవుతాయని.. ప్రయాణికులకు కూడా సులువుగా ఉంటుందంటున్నారు. ప్రస్తుతం నిజాంపట్నం పోర్టుకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రెండున్నర గంటల సమయం పడుతోంది. గుంటూరు నుంచి నిజాంపట్నం పోర్టుకు ప్రతిపాదనలను కేంద్రానికి పంపింది. ఈ రోడ్డు గుంటూరు నుంచి తీర ప్రాంతానికి కలుపుతుంది. ఈ హైవేతో ఉత్తర, దక్షిణ రాష్ట్రాలకు ఆక్వా ఉత్పత్తులు చేరవేయడానికి అవకాశం ఉంటుంది. బుడంపాడు దగ్గర ఈ రోడ్డు కోల్‌కతా-చెన్నై నేషనల్ హైవే 16కు కలుస్తుంది.గుంటూరు నుంచి నిజాంపట్నం పోర్టుకు గుంటూరు నుంచి జాతీయ రహదారి వరకు ఉన్న మార్గాన్ని కలుపుతారు. జాతీయ రహదారి నుంచి నారాకోడూరు వరకు నాలుగు వరుసల రహదారిని నిర్మిస్తారు. అనంతరం నారాకోడూరు నుంచి నిజాంపట్నం పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మిస్తారు. దీనికి సుమారు రూ.1400 కోట్ల నుంచి రూ.1500 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. నేషనల్ హైవే నుంచి నారాకోడూరు వరకు 5 కిలోమీటర్ల దూరం ఉంటుంది. నారాకోడూరు నుంచి నిజాంపట్నం పోర్టు వరకు 46 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మిస్తారు. ప్రస్తుతం నిజాంపట్నం రోడ్డు %=ఒడీ% పరిధిలో ఉంది. కేంద్రం నుండి అనుమతి వస్తే.. ఈ కొత్త నేషనల్ హైవేకు నంబరు ఇస్తారు.కేంద్రం పోర్టులను అనుసంధానించే రోడ్లకు ప్రాధాన్యం ఇస్తోంది.. నిజాం పోర్టు ముఖ్యమైన మార్గం కాబట్టి అన్ని అనుమతులు త్వరగా వచ్చే అవకాశం ఉంది అంటున్నారు. మొదట క్షేత్రస్థాయిలో సమగ్రంగా అధ్యయనం చేసి డీపీఆర్‌ను తయారు చేస్తారు. ఈ నాలుగు లైన్ల కొత్త హైవే కోల్‌కతా-చెన్నై నేషనల్ హైవే, కత్తిపూడి-ఒంగోలు నేషనల్ హైవే 216కు కలుస్తుంది. అందుకే పంటలు, రొయ్యలు, చేపలు రవాణా చేయడం సులువుగా ఉంటుందంటున్నారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పూర్తయితే ఆ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయంటున్నారు.గుంటూరు నుంచి నుంచి నిజాంపోర్టుకు హైవే నిర్మాణంతో డెల్టా ప్రాంతంలో పండే వరి, జొన్న, మొక్కజొన్న వంటి పంటలను సులువుగా రవాణా చేయొచ్చు. ఇటు పూలు, అపరాలు కూడా రవాణా చేయడానికి ఉపయోగపడుతుంది. పోర్టుకు వెళ్లడానికి, రావడానికి ఈ రోడ్డు చాలా అనుకూలంగా ఉంటుంది. తీర ప్రాంతంలో రొయ్యలు, చేపల్ని ఇతర ప్రాంతాలకు రవాణా చేయడానికి ఈ గుంటూరు-నిజాంపట్నం పోర్టు రోడ్డు ఉపయోగపడుతుంది. ఈ మార్గానికి సంబంధించిన ప్లాన్ ను తయారు చేసి ఆమోదం కోసం పంపామన్నారు అధికారులు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పూర్తయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందంటున్నారు.

# ఏపీలోని ఆ రైల్వే స్టేషన్ ప్రారంభం..

## అక్టోబర్ 2న ముహూర్తం ఫిక్స్!, ఎయిర్‌పోర్ట్ రేంజ్ లుక్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ పథకం కింద రూ.21.13 కోట్లతో ఆధునీకరించారు. అక్టోబరు 2న ప్రారంభోత్సవానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం నూతన వసతులు, విశాలమైన స్థలం, తాగునీటి ట్యాంకులు, ఆధునిక మరుగుదొడ్లు, డిజిటల్ వ్యవస్థ, పార్కింగ్ స్థలం వంటి అనేక మార్పులు చేశారు. స్టేషన్ గోడలపై స్వాతంత్ర్య సమరయోధుల బొమ్మలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఆంధ్రప్రదేశ్‌లో అమృత్ భారత్ పథకం కింద రైల్వేస్టేషన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. తాజాగా అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద కాకినాడ టౌన్ స్టేషన్‌ను ఆధునీకరించే పనులు దాదాపు పూర్తయ్యాయి. అక్టోబరు 2న స్టేషన్ ప్రారంభోత్సవం చేయడానికి రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.. ఈ స్టేషన్‌ను ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. వాస్తవానికి ప్రధాని నరేంద్రమోదీ 2023లో దేశవ్యాప్తంగా పలు స్టేషన్ల అభివృద్ధికి ఒకేసారి శంకుస్థాపన చేసినా నిధులు ఆలస్యంగా విడుదల కావడంతో పనులు ఆలస్యమయ్యాయి. 2024 నుంచి పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తున్నారు.కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్‌లో రూ.21.13 కోట్లతో అమృత్‌భారత్ పనులు చేశారు.. పూర్తిగా రూపురేఖలు మారాయి. రైల్వే స్టేషన్‌ను మరింత అందంగా, సౌకర్యవంతంగా మార్చడానికి ఈ పనులు చేపట్టారు. రైల్వే స్టేషన్‌ను ఆధునిక వసతులతో తీర్చిదిద్దారు.. ప్రయాణికుల కోసం కొత్త సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే ప్లాట్‌ఫాం పనులు పూర్తికాగా.. టైల్స్‌తో అందంగా మార్చారు. స్టేషన్‌లో పాత కుర్చీలను తొలగించి స్టీల్ కొత్త కుర్చీలు మార్చారు, తాగునీటి ట్యాంకులు, మరుగుదొడ్లు వంటి అనేక మార్పులు చేశారు. ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్టేషన్ లోపలికి, బయటికి వెళ్ళే దారులను అందంగా తీర్చిదిద్దారు. అంతేకాదు రైల్వే స్థలాన్ని విశాలంగా చేశారు.. మూడు ట్రాక్‌లుగా విభజించారు.. వాటి మధ్య స్టీల్ డివైడర్‌ను కూడా ఏర్పాటు చేశారు. కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ దగ్గర పచ్చదనం కోసం మొక్కలు నాటారు. వికలాంగులు, ప్రయాణికులు ట్రాలీ బ్యాగులు తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా ఓ దారి ఏర్పాటు చేశారు. ప్లాట్‌ఫాంల దగ్గర నలుగురు ఒకేసారి తాగడానికి వీలుగా స్టీల్ తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు కట్టారు. సాధారణ, %ూజ% విశ్రాంతి గదులు అందుబాటులోకి తెచ్చారు. రైళ్ల రాకపోకల కోసం డిజిటల్ సిస్టం అమర్చారు. పార్కింగ్ స్థలాన్ని కొత్తగా నిర్మించారు. స్టేషన్ గోడలపై స్వాతంత్ర్య సమరయోధుల బొమ్మలు వేశారు. మొత్తానికి కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ కొత్త లుక్‌లో కనిపిస్తోంది.

# తెలంగాణకు మరో 3 కంపెనీలు..

## రూ. 3,745 కోట్ల పెట్టుబడులు, యువతకు భారీగా ఉద్యోగావకాశాలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రూ. 3,745 కోట్ల పెట్టుబడులతో మూడు భారీ కంపెనీలు నెలకొల్పడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జేఎస్‌డబ్ల్యూ యూఏవీ, తోషిబా, హిందుస్థాన్ కోకా కోలా కంపెనీలు పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా 1,518 మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. వ్యవసాయం, విద్యుత్ రంగాలకు ఈ నిర్ణయం ఊతమిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరో మూడు భారీ కంపెనీలు మొత్తం రూ. 3,745 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి.., తద్వారా 1,518 మంది యువతకు ప్రత్యక్ష ఉపాధి కల్పించడానికి ముందుకొచ్చాయి. మంగళవారం సచివాలయంలో జరిగిన పారిశ్రామిక ప్రోత్సాహకాల మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షత వహించగా.. ఆర్థిక శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో పాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.జేఎస్‌డబ్ల్యూ యూఏవీ లిమిటెడ్ మహేశ్వరంలో రూ. 785 కోట్ల పెట్టుబడితో ఒక కొత్త యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 364 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ పరిశ్రమ ప్రధానంగా రాష్ట్రంలో పండ్ల తోటలు సాగు చేసే రైతులను ప్రోత్సహించడం, వ్యవసాయాధారిత ఉత్పత్తులకు విలువ జోడించడంపై దృష్టి సారిస్తుంది. ఇది తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.తోషిబా కంపెనీ రాష్ట్రంలో రూ. 562 కోట్ల పెట్టుబడితో ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, గ్యాస్ ఇన్సులేటివ్ స్విచ్‌గేర్, బుషింగ్స్ వంటి విద్యుత్ పరికరాల తయారీ పరిశ్రమను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 554 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ రంగంలో పెట్టుబడుల రాకతో రాష్ట్రంలో విద్యుత్ మౌలిక వసతులు మరింత బలోపేతం అవుతాయని అధికారులు వెల్లడించారు.హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ కంపెనీ అత్యధికంగా రూ. 2,398 కోట్ల భారీ పెట్టుబడితో ఒక పరిశ్రమను నెలకొల్పనుంది. ఈ యూనిట్ ద్వారా సుమారు 600 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఈ పెట్టుబడితో కోకా కోలా సంస్థ తన కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కోకా కోలా వంటి సంస్థల రాకతో రాష్ట్రంలో మామిడి, నారింజ వంటి పండ్ల రైతులు గణనీయంగా లబ్ధి పొందుతారని, వారి పంటలకు భారీ డిమాండ్ ఏర్పడుతుందని తెలిపారు.మంత్రివర్గ ఉపసంఘం వివిధ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిన మరిన్ని కంపెనీల ప్రతిపాదనలు, ఒప్పందాలపై కూడా సమీక్షించింది. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించడానికి పూర్తి సహకారం అందిస్తుందని తద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేస్తుందని అధికారులు తెలిపారు. ఈ పెట్టుబడులు రాబోయే రోజుల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆధార్ లేకున్నా ఫ్రీ బస్ జర్నీ.. కండక్టర్ తిరస్కరిస్తే ఈ నెంబర్‌కు కాల్ చేయండి




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహా లక్ష్మి ఉచిత బస్సు పథకంలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. కొం దరు కండక్టర్లు ఆధార్ కార్డు మాత్రమే చెల్లుబాటు అవుతుందని ఇతర గుర్తింపు కార్డులను తిరస్కరి స్తున్నారు. దీనివల్ల మహిళా ప్రయాణికులు ఇబ్బందులు పడుత న్నారు. అయితే ఆధార్ కార్డే అవసరం లేదని.. తెలంగాణ స్థానికత కలిగిన ఏ గుర్తింపు కార్డు అయినా చెల్లుబాటు అవుతుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయవచ్చని ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రంలో ఏ మూల నుంచి ఏ మూలకైనా.. ఆర్డీనరీ నుంచి ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకు జీరో టికెట్ తీసుకొని ట్రావెల్ చేసే వీలు కల్పించారు. అయితే.. ఈ పథకం కింద మహిళలకు ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరుస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పథకం నిబంధనల ప్రకారం.. ఆధార్ కార్డు, ఓటరు ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ వంటి తెలంగాణ స్థానికత ఉన్న గుర్తింపు కార్డుల్లో ఏది చూపించినా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతించాలి. కానీ కొందరు కండక్టర్లు ఈ నిబంధనలను పాటించకుండా మహిళా ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.చాలామంది కండక్టర్లు కేవలం ఆధార్ కార్డు మాత్రమే చెల్లుబాటు అవుతుందని పట్టుబడుతున్నారు. ఇతర గుర్తింపు పత్రాలను చూపించినా తిరస్కరిస్తున్నారు. దీంతో మహిళలు టికెట్ తీసుకోవడమో లేదా మధ్యలోనే బస్సు దిగిపోవడమో చేస్తున్నారు. ఈ తరహా సంఘటనలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, జిల్లాల మధ్య తిరిగే బస్సుల్లో ఎక్కువగా జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆధార్ కార్డులో పాత ఫోటో ఉందని.., చిరునామా సరిగా లేదని ఆధార్ అప్డేట్ కాలేదని చెప్పి ప్రయాణానికి అనుమతించటం లేదు. వయస్సు పెరిగిన మహిళలు, గ్రామీణ ప్రాంతాల మహిళలు తమ ఆధార్‌ను అప్‌డేట్ చేయించుకోకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ కారణంతో వారిని బస్సులో నుంచి మధ్యలోనే దించేసిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. గత కొన్ని రోజులుగా ఇలాంటి ఫిర్యాదులు దాదాపు 400 వరకు నమోదైనట్లు తెలుస్తోంది.ఈ సమస్యలపై గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ స్పందించారు. ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు.. ఏదైనా గుర్తింపు కార్డు మహాలక్ష్మి ఉచిత బస్సు పథకానికి చెల్లుబాటు అవుతాయని చెప్పారు. గతంలో ఆర్టీసీ ప్రకటించినా కొందరు కండక్టర్లు ఇబ్బంది పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆధార్ కార్డు లేకపోయినా.. తెలంగాణ స్థానికత కలిగిన గుర్తింపు కార్డుతో ఉచిత బస్సుల్లో ప్రయాణం చేయవచ్చునని చెప్పారు. కండక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రయాణికులు ఈ విషయమై 040-69440000 నంబర్‌కు లేదా స్థానిక డిపో మేనేజర్లకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు.కండక్టర్లకు ఈ పథకం నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మహిళలను ఏ విధంగానూ ఇబ్బంది పెట్టవద్దని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్ర స్థాయిలో ఇంకా సమస్యలు పరిష్కారం కాలేదు. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఈ సమస్యలపై దృష్టి సారించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని మహిళా ప్రయాణికులు కోరుతున్నారు. కండక్టర్లందరికీ మరోసారి తగు ఆదేశాలు జారీ చేసి, ప్రయాణికులకు సులభమైన, సజావుగా ప్రయాణం చేసేలా చూడాలని అంటున్నారు.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..



హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకుగాను విద్యా రంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్ర విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోన్న సంగతి తెలిసిందే. అలానే రాష్ట్రంలో కొత్తగా మరో 4 ఐటీఐలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే అధికారులు దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ వివరాలు..తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి ఉచితంగా నాణ్యమైన, మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తోన్న ప్రభుత్వం ఆ దిశగా మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్రంలో మరో నాలుగు కొత్త ఐటీఐ(ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు) కాలేజీలను ఏర్పాటు చేయబోతుంది. రాష్ట్రంలోని నాలుగు వేర్వేరు నియోజకవర్గాల్లో ఈ 4 కొత్త ఐటీఐలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రెడీ అయ్యింది. దీనిలో భాగంగా అచ్చంపేటలోని కొండారెడ్డి, శామీర్‌పేట శివారులోని జినోమ్ వ్యాలీ, ఖమ్మం జిల్లా మధిరలతో పాటుగా మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గాల్లో ఈ ఐటీఐలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.నాలుగు ఐటీఐ కాలేజీల ఏర్పాటుకు సంబంధించి అధికారులు ఇప్పటికే ప్రతిపాదనలు రెడీ చేసి ప్రభుత్వానికి అందించారు. రానున్న మంత్రివర్గ సమావేశంలో వీటికి ఆమోదం లభించే అవకాశం ఉందంటున్నారు. కొన్ని రోజుల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జినోమ్ వ్యాలీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసినందుకు.. ఇక్కడ టెక్నికల్ ఉద్యోగాలకు అవకాశాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అందుకే ఈ ప్రాంతంలో త్వరలోనే ఒక ఐటీఐ కాలేజీ ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. దాని ప్రకారమే అధికారులు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు రెడీ చేశారు. జినోమ్ వ్యాలీతో పాటు మరో మూడు ప్రాంతాల్లో కూడా ఐటీఐ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.కొండాపూర్, జీనోమ్ వ్యాలీ, మధిర, చెన్నూరు ప్రాంతాల్లో ఐటీఐలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నాయని.. కనుక వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచే ఇక్కడ ఐటీఐలు ప్రారంభిచేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలలో 98 శాతం అడ్మిషన్లు పూర్తి అయ్యాయి. దీంతో రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఐటీఐల అవసరం ఉంది అనే దానిపై సర్కార్.. ప్రజాప్రతినిధుల నుంచి ప్రతిపాదనలు స్వీకరించింది. వీటికి తగ్గట్టుగా రాష్ట్రంలో మరో నాలుగు ఐటీఐ కాలేజీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయనుంది. ఒక్కో పాఠశాలకు రూ. 200 కోట్ల చొప్పున కేటాయిస్తుంది. ప్రస్తుతం మొత్తం 78 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటితో పాటుగా రేవంత్ సర్కార్ తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభించనుంది. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నాగర్ కర్నూలు, రంగారెడ్డి జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేయనుంది. వీటిలో టిఫిన్, మధ్యాహ్నం భోజనం, ట్రాన్స్‌పోర్ట్ అన్నీ ఉచితంగా అందించనున్నారు. ఒక్కో పాఠశాల కోసం ప్రభుత్వం 12 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. త్వరలోనే వీటిని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించేందుకు సిద్ధం అవుతోంది.

# కుక్కగోరు గుచ్చుకొని యువకుడు మృతి.. వామ్మో అంత డేంజరా? ఇలాంటి పని చేయకండి



హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. పెంపుడు కుక్క గోరు గుచ్చుకోవడంతో ఓ యువకుడు రేబిస్ లక్షణాలతో మరణించాడు. అనుకోని విధంగా గోరు గుచ్చుకోవటం.. ఆ తర్వాత గాయాన్ని నిర్లక్ష్యం చేయటంతో యువకుడి ప్రాణం పోయింది. కుక్క కాటు లేదా గోరు గుచ్చుకోవడం ద్వారా సంక్రమించే రేబిస్ లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.అహ్మదాబాద్ సిటీ పోలీస్ కంట్రోల్ రూమ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఒక పోలీసు అధికారి కుక్కగోరు గుచ్చుకొని మరణించిన విషయం తెలిసిందే. గత 25 ఏళ్లుగా పోలీసు శాఖలో సేవలందిస్తున్న మంజారియా అనే అధికారి ఐదు రోజుల క్రితం అకస్మాత్తుగా తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యారు. అనుకోని విధంగా తన పెంపుడు కుక్క గోరు గుచ్చుకోవటంతో రేబిస్ వ్యాధి లక్షణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ ఇటువంటి విషాదకర ఘటనే చోటు చేసుకుంది.పెంపుడు కుక్క గోరు గుచ్చుకోవడం వల్ల ఒక యువకుడు రేబిస్ వ్యాధితో మరణించాడు. వివరాల్లోకి వెళితే.. ఏడూళ్లబయ్యారం గ్రామానికి చెందిన సందీప్ అనే పాతికేళ్ల యువకుడు రెండు నెలల క్రితం ఒక కుక్కపిల్లను ఇంటికి తీసుకొచ్చాడు. అయితే దానిని మచ్చిక చేసుకునే క్రమంలో సందీప్ తండ్రిని కుక్క కరిచింది. అదే సమయంలో అక్కడే ఉన్న సందీప్ చేతికి కుక్క కాలి గోరు గుచ్చుకుంది. తండ్రికి వెంటనే చికిత్స చేయించిన సందీప్.. తన గాయాన్ని చిన్నదే కదా అని నిర్లక్ష్యం చేశాడు.గోరు గుచ్చుకున్న గాయం మానిపోయినా.. కొన్ని రోజుల తర్వాత సందీప్‌లో రేబిస్ లక్షణాలు కనిపించడం మొదలయ్యాయి. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, బలహీనత, అయోమయం వంటి లక్షణాలతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరాడు. దురదృష్టవశాత్తు.. సోమవారం (సెప్టెంబర్ 22) నాడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.కుక్క కాటు లేదా గోరు గుచ్చుకోవడం ద్వారా సంక్రమించే రేబిస్ వ్యాధి అత్యంత ప్రమాదకరమని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ వైరస్ మెదడు, ఆ తర్వాత నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. సాధారణంగా కుక్క కాటు తర్వాత లక్షణాలు కనిపించడానికి కొన్ని వారాల నుంచి నెలల సమయం పడుతుందని తెలిపారు. ఒకసారి జ్వరం, తలనొప్పి, గందరగోళం, నీటిని చూస్తే భయపడటం (హైడ్రోఫోబియా) వంటి లక్షణాలు కనిపిస్తే రోగిని రక్షించడం దాదాపు అసాధ్యమని వైద్య నిపుణులు చెబుతున్నారు.కుక్క కరిచినా, గోరు లేదా పంటితో గాయం చేసినా వెంటనే దానిని సబ్బు, నీటితో బాగా కడగాలి. చిన్న గాయం కదా అని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆస్పత్రికి లేదా వైద్యుడిని సంప్రదించి రేబిస్ వ్యాక్సిన్‌ను తప్పకుండా వేయించుకోవాలి.

పెంపుడు కుక్కలకు, పిల్లులకు క్రమం తప్పకుండా రేబిస్ వ్యాక్సిన్ వేయించాలి. ఇది వాటి ఆరోగ్యానికే కాకుండా కుటుంబ సభ్యులందరి రక్షణకు కూడా ఎంతో అవసరం. పెంపుడు కుక్కల గోళ్లు పొడవుగా పెరగకుండా నిపుణులైన వెటర్నరీ డాక్టర్లతో వాటిని కత్తిరించాలి.

వీధి కుక్కలు లేదా అపరిచిత జంతువులకు దూరంగా ఉండాలి. వాటితో జాగ్రత్తగా వ్యవహరించాలి. లేదంటే ప్రమాదాల బారిన పడి ఛాన్స్ ఉంటుంది.

# అమరావతిలో ప్రముఖ దిగ్గజ హోటల్ నిర్మాణం.. శంకుస్థాపన చేశారు, అక్కడ రూ.500 కోట్లతో!




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో హోటల్స్ నిర్మాణానికి పలు సంస్థలు క్యూ కడుతున్నాయి. వరుణ్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అమరావతిలో నోవోటెల్ హోటల్ నిర్మాణానికి భూమి పూజ చేసింది. అంతేకాదు విశాఖపట్నంలో కూడా రూ.500 కోట్ల భారీ హోటల్ నిర్మించనున్నారు. సింగపూర్ తరహాలో మూడు టవర్లతో ఈ హోటల్ ప్లాన్ చేశారు. ఇలా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వరుణ్ గ్రూప్ ముందుకు వచ్చింది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి పలు సంస్థలు, కంపెనీలు క్యూ కడుతున్నాయి.. వీటిలో హోటల్స్ కూడా ఉన్నాయి. అమరావతిలో ప్రభుత్వం నుంచి భూములు కేటాయించిన జరిగిన సంస్థలు వరుసగా భూమిపూజలు నిర్వహిస్తున్నాయి.. త్వరలోనే నిర్మాణ పనులు కూడా ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నాయి. తాజాగా సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన లింగాయపాలెం రెవెన్యూ పరిధిలో ప్రముఖ హోటల్‌కు శంకుస్థాపన చేశారు. లింగాయపాలెం సమీపంలో వరుణ్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ (నోవోటెల్ హోటల్స్ అండ్ రిసార్ట్స్) సంస్థ భూమిపూజ నిర్వహించింది. లింగాయపాలెం రెవెన్యూ పరిధిలో సీఆర్డీఏ కేటాయించిన 4 ఎకరాల విస్తీర్ణంలో ఈ హోటల్ నిర్మించనున్నారు. అమరావతి మాత్రమే కాదు విశాఖపట్నంలో కూడా వరుణ్ గ్రూప్ రూ.500 కోట్లతో ఒక పెద్ద హోటల్ కట్టనుంది. ప్రస్తుతం ఉన్న 'ది గేట్ వే' హోటల్‌ను తీసేసి, అక్కడ మూడు టవర్లు కట్టాలని ప్లాన్ చేశారు. సింగపూర్‌లోని మెరైన్ బే సాండ్స్ తరహాలో ఈ నిర్మాణాలు ఉంటాయి. భోగాపురం ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం అభివృద్ధి చెందుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మారుతున్న కాలానికి తగిన విధంగా, వినియోగదారుల అభిరుచి మేరకు నూతన నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభుకిశోర్.మొదటి టవర్‌లో 374 గదులతో ఫైవ్ స్టార్ హోటల్ ఉంటుంది. రెండో టవర్‌లో సర్వీస్డ్ అపార్ట్‌మెంట్స్ ఉంటాయి. మూడో టవర్‌లో 2.80 లక్షల చదరపు అడుగుల గ్రేడ్-1 ఆఫీస్ స్పేస్, 30 వేల చదరపు అడుగుల లగ్జరీ రిటైల్ షాపులు ఉంటాయి. పైన హెలికాప్టర్ దిగడానికి హెలిప్యాడ్, స్విమ్మింగ్ పూల్ కూడా ఉంటాయి. మూడున్నరేళ్లలో ఈ నిర్మాణాలు పూర్తి చేయాలని అనుకుంటున్నారు. విశాఖపట్నంలో హోటల్ రంగానికి మంచి భవిష్యత్తు ఉందన్నారు వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్‌దేవ్. విశాఖపట్నంలో అతిథి సత్కారానికి చాలా ప్రాధాన్యం ఉందన్నారు. మొత్తం మీద వరుణ్ గ్రూప్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అమరావతిలో కొత్త హోటల్ పనులు కూడా అతి త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉంది అంటున్నారు.

# శ్రీవారి సేవకుల చిరకాల కోరిక తీర్చనున్న టీటీడీ



అమరావతి : తిరుమల శ్రీవారి ఆలయంలో నేడు వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఆరంభం అయ్యాయి. మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు అర్చకులు. ఇందులో భాగంగా శ్రీవారి సేనాధిపతి శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు.బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి సేవకులను మరింత విస్తృతంగా వినియోగించుకోనుంది టీటీడీ. ఈ క్రమంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వారితో సమావేశం అయ్యారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవలందించేందుకు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన శ్రీవారి సేవకులతో తిరుమలలోని ఆస్థాన మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారిని భగవద్బంధువులుగా అభివర్ణించారు. శ్రీవారి సేవకులంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ప్రతిసారి శ్రీవారి సేవకుల గురించే ప్రస్తావిస్తానని తెలిపారు. దేశంలోని ఎంతోమంది ప్రముఖులు శ్రీవారి సేవ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని, తిరుమలకు విచ్చేసే భక్తుల్లోనే భగవంతుడు ఉన్నాడని, వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని చెప్పారు. శ్రీవారి సేవను మరింత బలోపేతం చేస్తామని, ఈ విభాగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.శ్రీవారి సేవకుల సేవా కాలం ముగిసిన అనంతరం వారు భక్తులకు అందిస్తున్న విశేష సేవలకుగాను మరింత మెరుగైన స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఈ విషయంపై బోర్డు సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. పని వేళలతో పని లేకుండా నిరంతరం భక్తుల సేవలో అహర్నిశలు శ్రమించే టీటీడీ ఉద్యోగులకు ప్రతి విభాగంలోనూ శ్రీవారి సేవకులు వెన్నుదన్నుగా ఉంటోన్నారని చెప్పారు.బ్రహ్మోత్సవాల్లో విధులు నిర్వర్తించడానికి డెప్యూటేషన్ పై వచ్చిన అధికారులు, సిబ్బందితో టీటీడీ అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి వేరుగా మరో సమావేశాన్ని నిర్వహించారు. వారికి దిశా నిర్దేశం చేశారు. ఈసారి బ్రహ్మోత్సవాలను ఎంతో సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా రూపొందించామని, నిర్ధుష్ట విధివిధానాలతో పాటు చెక్‌లిస్ట్‌లను కూడా సిద్ధం చేశామని, తద్వారా భక్తుల నుండి సరైన ఫీడ్‌బ్యాక్ పొందేందుకు వీలుకలుగుతుందని తెలియజేశారు.

# సీఎం చంద్రబాబుకు సీఐ శంకరయ్య లీగల్ నోటీసులు

## రూ 1.45 కోట్లు చెల్లించాలి..!

అమరావతి : ఒక సీఐ నేరుగా సీఎం కు నోటీసులు పంపారు. ఈ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారుతోంది. పులివెందుల సీఐగా పని చేసిన సీఐ శంకరయ్య సీఎం చంద్రబాబుకు నోటీసులు పంపించారు. ఆ నోటీసుల్లో తన పరువు ప్రతిష్టకు భంగం కలిగిస్తూ మాట్లాడారంటూ.. అసెంబ్లీలో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. తనకు 1.45 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. వివేకా హత్య జరిగిన సమయంలో శంకరయ్య పులివెందుల సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా పనిచేసారు.ఒక పోలీసు అధికారి ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు నోటీసులు ఇచ్చిన ఘటన ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చగా మారింది. వివేకా హత్య కేసు సమయంలో పులివెందుల సీఐగా పని చేసిన శంకరయ్య ఇప్పుడు చంద్రబాబుకు నోటీసులు పంపారు. ఈ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేయడమే కాకుండా తన ప్రతిష్టకు భంగం కలిగించేలా చంద్రబాబు మాట్లాడారని, దీనికి తనకు 1.45 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని, అసెంబ్లీలో బహిరంగంగా క్షమాపణలు చెప్పాలంటూ చంద్రబాబుకు పంపిన లీగల్ నోటీసుల్లో శంకరయ్య పేర్కొన్నారు. తన న్యాయవాది ద్వారా ఈ లీగల్ నోటీసులను శంకరయ్య చంద్రబాబుకు పంపారు. వివేకా హత్య కేసు వ్యవహారంలో సీఐగా పని చేసిన శంకరయ్య పైన పలు ఆరోపణలు వచ్చాయి.అప్పటి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి.. స్థానికంగా కొందరి ఒత్తిడి వల్ల తొలుత కేసులు నమోదు చేయకుండా.. ఘటన ప్రదేశాన్ని శుభ్రం చేయడం, ఆధారాల్ని మరుగున పర్చే విధంగా సీఐ వ్యవహరించారని ఆరోపణలు వినిపించాయి. శంకరయ్య ప్రస్తుతం కర్నూలు రేంజ్ లో వీఆర్ లో ఉన్నారు. వివేకా కేసులో చంద్రబాబు తనపై నిరాధర ఆరోపణలు చేశారని శంకరయ్య తన లాయర్ తో ఈ నెల 18న నోటీసులు పంపారు. కాగా, వివేకా హత్య తరువాత ప్రభుత్వం సీఐ శంకరయ్యను సస్పెండ్ చేసింది. దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించింది. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం 2021 అక్టోబర్ 6న సస్పెన్షన్ ను ఎత్తివేసింది. సీబీఐ విచారణ సమయంలోనూ శంకరయ్య తన స్టేట్మెంట్ ఇచ్చారు. ఇక, ఇప్పుడు ఈ కేసు సుప్రీంలో విచారణలో ఉంది. ఇప్పుడు సీఐ శంకరయ్య నేరుగా సీఎం చంద్రబాబుకు నోటీసులు పంపటంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది.

# కడప మేయర్ సురేష్‌బాబుపై మళ్లీ అనర్హత వేటు, వాట్ నెక్ట్స్..



అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కడప మేయర్ సురేశ్ బాబు పైన అనర్హత వేటు వేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలోనే పలు ఆరోపణల కారణంగా సురేష్ బాబును మేయర్ పదవి నుంచి తెలిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా, ఆ సమయంలో సురేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు సూచన మేరకు సురేష్ బాబుకు మరో అవకాశం కల్పించారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం సురేశ్ బాబు పైన వచ్చిన ఆరోపణల నిర్ధారణతో అనర్హత వేటు వేస్తూ నిర్ణయించింది.కడప మేయర్ సురేశ్ బాబు పదవి కోల్పోయారు. సురేష్ బాబు పైన అనర్హత వేటు వేస్తూ ఏపీ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సురేష్ బాబు కుటుంబీకులు కడప నగర పాలక సంస్థ లో సివిల్ కాంట్రాక్టులు చేపట్టారని.. ఎమ్మెల్సీ మాధవి రెడ్డి గత ఏడాది ఫిర్యాదు చేసారు. దీని పైన విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి కాంట్రాక్టులు చేసిన విషయం వాస్తవమేనని తేల్చి ఏపీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దీంతో, పురపాలక శాఖ ఈ ఏడాది మార్చి 24న సురేష్ బాబు కు నోటీసులు జారీ చేసింది. ఆ తరువాత పదవి నుంచి తెలిగిస్తూ మేలో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, సురేష్ బాబు ఈ ఉత్తర్వుల పైన హైకోర్టును ఆశ్రయించారు. ఉద్దేశ పూర్వకంగా తనను మేయర్ పదవి నుంచి తప్పించారని పేర్కొన్నారు. సురేష్ బాబు పిటీషన్ పైన హైకోర్టులో వాదనలు జరిగాయి.సురేష్ బాబు నుంచి పదవి తొలిగింపు పై హైకోరు ను ఆశ్రయించటంతో పాటుగా.. తన వాదన వినిపించేందుకు మరో అవ కాశం కల్పించాలని కోరారు. దీంతో, సురేష్ బాబుకు మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 17న ఆయన పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శికి తన వాదన వినిపించారు. విజిలెన్స్ విచారణ కమీషన్ వాంగ్మూలం పరిగణలోకి తీసుకున్న మున్సిపల్ శాఖ మేయర్ ను పదవి నుంచి తెలిగించింది. ఈ మేరకు జారీ చేసిన నోటిఫికేషన్ ను ఈ రోజు అధికారులు సురేష్ బాబుకు అందించనున్నారు. కాగా, సురేష్ బాబు ను పదవి నుంచి తప్పించటంతో.. ఇప్పుడు వైసీపీ నేతలు ఈ వ్యవహారంలో ఏ విధంగా స్పందిస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# జగన్ కు విపక్ష హెూదాపై ట్విస్ట్-హైకోర్టు కీలక నిర్ణయం..!



అమరావతి :ఏపీలో గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే సాధించిన వైసీపీకి ప్రధాన విపక్షంగా గుర్తింపు, పార్టీ అధినేత వైఎస్ జగన్ కు విపక్ష నేత హెూదా కల్పించే వ్యవహారంలో ఇవాళ మరో ట్విస్ట్ ఎదురైంది. విపక్ష హెూదా కల్పించేందుకు తగినన్ని సీట్లు రాకపోవడంతో ఇవ్వలేమంటూ గతంలో స్పీకర్ ఇచ్చిన రూలింగ్ ఆధారంగా జగన్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్ష పార్టీగా ఉన్న వైసీపీకి ప్రధాన విపక్ష హెూదా ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జగన్ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభా వ్యవహారాలమంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీ కార్యదర్శి ప్రసన్నకుమార్ కు నోటీసులు ఇచ్చింది. జగన్ పిటిషన్ పై తమ అభిప్రాయాలు చెప్పాలని వీరిని కోరింది. అలాగే జగన్ గతంలో వేసిన మరో పిటిషన్ ను కూడా దీనికి జత చేయాలని ఆదేశించింది.గతంలో తనకు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వాలని కోరుతూ జగన్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. దీనిపై స్పందించిన స్పీకర్.. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదాను తామెలా ఇస్తామని ప్రశ్నించారు. జగన్ కు విపక్ష నేత హెూదా ఇచ్చేందుకు నిబంధనలు అంగీకరించవని తేల్చిచెప్పేశారు. ఈ మేరకు రూలింగ్ కూడా ఇచ్చారు. దీనిపై జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ఇవాళ మరోసారి విచారణకు వచ్చింది. దీంతో స్పీకర్ తో పాటు ముగ్గురు ప్రతివాదులకు నోటీసులు ఇచ్చిన హైకోర్టు.. ఈ కేసు తదుపరి విచారణను అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.ఇప్పటికే విపక్ష నేత హెూదా ఇవ్వడం లేదనే కారణం చూపి జగన్ అసెంబ్లీకి రావడమే మానేశారు. అలాగే జగన్ రాకపోవడంతో వైసీపీ ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీకి రావడం లేదు. ఈసారి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావాలని, వారికి తగినంత సమయం ఇస్తామని స్పీకర్, మంత్రులు కోరినా వారు మాత్రం స్పందించలేదు. చివరికి అసెంబ్లీకి రాకపోతే అనర్హత వేటు వేస్తామని కూడా డిప్యూటీ స్పీకర్ రఘురామ హెచ్చరికలు చేస్తున్నారు. అయినా వైసీపీ మాత్రం ప్రభుత్వం తదుపరి వ్యూహం కోసం ఎదురుచూస్తోంది.

# సభకు వైసీపీ గైర్హాజరీపై నెక్ట్స్, తేల్చేసిన ఎథిక్స్ కమిటీ - ఇక తప్పదు..!?





అమరావతి : అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలు గైర్హాజరు వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. ప్రతిపక్ష హెూదా పైన జగన్ హైకోర్టును ఆశ్రయించారు. సభలో తమకు ప్రతిపక్ష నేతకు ఇచ్చే సమయం ఇవ్వాలని జగన్ కోరుతున్నారు. ఇదే సమయంలో అసెంబ్లీకి తమ పార్టీ ఎమ్మెల్యేలు వెళ్తానంటే అభ్యంతరం లేదని జగన్ చెబుతున్నారు. కాగా, ఇదే అంశం పైన అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చర్చించింది. కమిటీలోని సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసారు. దీంతో.. ఇక కీలక పరిణామాలు చోటు చేసుకోవటం ఖాయంగా కనిపిస్తోంది.ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ కీలక అంశాల పైన చర్చించింది. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు శాసనసభకు హాజరుకాకుండా కేవలం సంతకాలు చేసి సర్దుకోవడం ఏం నైతికత అని కమిటీ అభిప్రాయపడింది. జీతభత్యాలతో పాటు ప్రొటోకాల్ మర్యాదలు పొందుతూ అసెంబ్లీకి రాకపోవడాన్ని ఎలా చూడాలని ప్రశ్నించింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను విస్మరించడంపై చర్చ జరగాలని నిర్ణయించింది. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు సభకు వచ్చి చట్టాల నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిందేనని తేల్చి చెప్పారు. వైసీపీ ఎమ్మెల్యే లు శాసనసభకు రాకపోవడం నైతికత ఎలా అవుతుందనే అంశాన్ని కమిటీ సభ్యులు లేవనెత్తారు. ఇది వారి బాధ్యతను విస్మరించటమేననే అభిప్రాయం వ్యక్తం అయింది.ఎమ్మెల్యేలు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంత సమస్యలను శాసనసభా వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి పాటుపడాలని హితవు పలికారు. సభకు రాకుండా ఈ బాధ్యతను విస్మరించడం అనైతికమే అవుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. సభకు రాకపోవడం అనైతికమే, తమ బాధ్యతను గుర్తించి వ్యవహరించాలని కమిటీ తరపున విజ్ఞప్తి చేద్దామనే అభిప్రాయాన్ని కొందరు సభ్యులు వ్యక్తం చేశారు. ఎవరెవరు జీతభత్యాలు తీసుకుంటున్నారు, ఎవరెవరు సభకు రాకుండా బయట రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళుతున్నారనేదీ రికార్డులను పరిశీలించి అప్పుడు ఒక నిర్ణయానికి వస్తే బాగుంటుందని ఇతర సభ్యులు అభిప్రాయపడ్డారు. దీంతో వచ్చే సమావేశం నాటికి ఈ రికార్డులను కమిటీ ముందుంచాలని ఛైర్మన్ బుద్ధప్రసాద్ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు.

# శాలరీ అకౌంట్ ఉన్న ప్రతి ఉద్యోగికి రూ.1.50 కోట్ల వరకు.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..!



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల నుంచి రూ. 1.50 కోట్ల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు వివిధ బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. సింగరేణి సంస్థ స్ఫూర్తితో ఈ పథకాన్ని రూపొందిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రికార్డు స్థాయిలో ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల నుంచి రూ. 1.50 కోట్ల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ వివిధ బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. శాలరీ అకౌంట్ ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి దేశంలోనే అత్యుత్తమ ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలు అందించాలని ప్రభుత్వం డిసైడ్ అయింది.ఈ పథకానికి సింగరేణి సంస్థే స్ఫూర్తి అని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. సింగరేణి ఉద్యోగులు, కార్మికులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబానికి రూ. 1 కోటి బీమా ఇచ్చేలా ఆ సంస్థ పలు బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంది. ఈ పథకాన్ని చూసి కేంద్ర బొగ్గు శాఖ కూడా ప్రేరణ పొంది.. దేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ అయిన కోల్ ఇండియాలో కూడా ఇలాంటి పథకాన్ని అమలు చేయడానికి శ్రీకారం చుట్టింది.ప్రస్తుతం.. ఎస్‌బీఐలో శాలరీ ఖాతా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొన్ని ప్రయోజనాలు అందుతున్నాయి. ప్రమాదంలో ఉద్యోగి మరణిస్తే కుటుంబానికి రూ. 1 కోటి బీమా లభిస్తుంది. విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 1.60 కోట్ల బీమాతో పాటు, రూపే డెబిట్ కార్డు ఉంటే అదనంగా మరో రూ. 1 కోటి చెల్లిస్తారు. శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 1 కోటి, సహజ మరణం అయితే రూ. 10 లక్షలు లభిస్తాయి. నెలకు రూ. 2,495 ప్రీమియం చెల్లిస్తే గరిష్ఠంగా రూ. 30 లక్షల వరకూ ఆరోగ్య బీమా సౌకర్యం ఉంటుంది. సంవత్సరానికి ఒకసారి ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న ప్రయోజనాల కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ.. ఇప్పటికే కొన్ని బ్యాంకులు అనేక రాయితీలు, సౌకర్యాలు ఇచ్చేందుకు అంగీకరించాయని ఇంకా ఎక్కువ బీమా సౌకర్యం కల్పించేలా ఒప్పించడానికి ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. ఈ పథకం అమలైతే తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఒక పెద్ద ఆర్థిక భరోసాగా మారనుంది.

# Youth assaults minor girl in Hyderabad's Adibatla

Hyderabad: A minor girl was allegedly sexually assaulted by a youth at Adibatla on the suburb on Tuesday.As per available information, the suspect Raju, who is a daily wage worker allegedly made sexual advances and also sexually assaulted the 17-year-old girl by taking her to a secluded spot in the neighbourhood.The incident, though delayed in being reported, was brought to the attention of the girl's mother, who subsequently lodged a complaint with the local police.The Adibatla police have registered the case and took up an investigation. The suspect was arrested and remanded in judicial custody.



# Harish Rao lashes out at Congress govt over Krishna River water row



Hyderabad: Former Minister and senior BRS MLA T Harish Rao on Wednesday lashed out at Chief Minister A Revanth Reddy and Irrigation Minister N Uttam Kumar Reddy for making reckless statements on Telangana's rights on Krishna River water. With their contradictory statements, ignorance and political compromises, the duo were weakening Telangana's case before the Krishna Water Disputes Tribunal, he said.In a strong rebuttal to Uttam Kumar Reddy, Harish Rao pointed out glaring contradictions in the government's stand. While Uttam Kumar Reddy earlier spoke of securing 763 TMCft, Revanth Reddy sought a blanket NOC (No Objection Certificate) from Andhra Pradesh for 500 TMCft, and later claimed the State's rightful share was 904 TMC."Who is correct? The Chief Minister or the Irrigation Minister? Every word counts, and their ignorance is pushing Telangana into a dangerous position," he warned.The senior BRS legislator accused the Congress of committing a historic betrayal by agreeing to a 299:512 TMCft ratio between Telangana and Andhra Pradesh, respectively before the State formation, effectively reducing Telangana's share in Krishna River water. He challenged the ruling party to prove its claim that BRS had signed on such an agreement and offered to resign if proven. "Will Congress leaders dare to do the same?" he challenged.He said under former Chief Minister K Chandrashekhar Rao's leadership, Telangana fought for and secured Section 3, which strengthened the State's case for a basin-wise allocation of 763 TMCft. "We fought in the Apex Council meetings, approached the Supreme Court, and wrote 28 letters for Section 3. On the other hand, the Congress is making contradictory statements that weaken Telangana's stand," he said.On the Sammakka Sarakka Barrage, Harish Rao dismissed Uttam Kumar Reddy's claims of securing approvals from Chhattisgarh. He said except for the NOC from Chhattisgarh, all permissions were obtained during the BRS rule. "KCR corrected the mistakes committed by the previous Congress government, constructed the barrage, and lifted water. Now they are boasting about an agreement over the submergence of 50 acres in Chhattisgarh as though they built the entire project. This is fake publicity," he said.The former Minister also accused the Congress of silence over Karnataka's decision to raise the Almatti Dam height from 519 to 524 feet. Calling it a conspiracy to dry up Mahabubnagar, Nalgonda, and Ranga Reddy districts, he questioned the Congress's silence over Andhra Pradesh's conspiracy to loot Telangana's water through Banakacherla. He said both the Congress and the BJP had repeatedly ignored Telangana's rights in river waters. He vowed that the BRS would continue to expose the Congress's lies and fight to protect Telangana's rightful share in Krishna River water.

# Cop serves legal notice to CM Naidu, seeks apology and Rs 1.45 crore


Amaravati: A police officer from Kadapa district has sent a legal notice to Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu, demanding a public apology in the Assembly and Rs 1.45 crore compensation for making "baseless" allegations against him in connection with the murder of former minister Y. S. Vivekananda Reddy.J. Shankariah, who was Circle Inspector of Pulivendula when Vivekananda Reddy was murdered in 2019, served legal notice directly to Chief Minister Naidu for repeated "malicious and false" statements during the investigation in the murder case.The police official, who is currently serving in Vacancy Reserve (VR) in Kurnool Range, stated that CM Naidu's allegations that he mishandled the case and allowed evidence and bloodstains to be destroyed damaged his reputation.The notice, sent through advocate G. Dharneshwar Reddy on September 18, demanded a public apology in the Assembly and Rs 1.45 crore in compensation for damage to his personal reputation.After the murder of Vivekananda Reddy, the uncle of former Chief Minister and YSR Congress Party president Y. S. Jagan Mohan Reddy, N. Chandrababu Naidu had alleged that in the presence of the Circle Inspector, the accused "wiped out" the evidence by clearing the blood stains.A week after the murder, Shankariah was suspended for dereliction of duty. After the Central Bureau of Investigation (CBI) took over the investigation into the murder case in 2020, Shankariah had recorded his statement.He had reportedly alleged that Kadapa MP Avinash Reddy and his aide Devireddy Shiva Shankar Reddy threatened him not to book the murder case and not to send the body for postmortem examination.He also reportedly told the CBI that he was also pressurised not to reveal to anyone that there were injury marks on Vivekananda Reddy's body. However, Shankariah did not come forward to record his statement before the magistrate.A few days later, on October 6, 2021, the then government of the YSR Congress party lifted his suspension. The CBI brought to the notice of the concerned court that Shankariah went back on his statement as he was influenced by the accused.Vivekananda Reddy, brother of former chief minister Y. S. Rajasekhara Reddy (YSR), and uncle of Jagan Mohan Reddy, was murdered at his residence in



Pulivendula on March 15, 2019, weeks before the elections.The 68-year-old former state minister and former MP was alone at his house when unidentified persons barged in and killed him. The CBI took over the investigation into the case in 2020 at the direction of the Andhra Pradesh High Court while hearing a petition of Vivekananda Reddy's daughter, Suneetha Reddy, who raised suspicion about some relatives.Expediting the probe into the case, the CBI in 2023 arrested Avinash Reddy's father, Y. S. Bhaskar Reddy and their follower, Uday Kumar Reddy. Avinash Reddy, who was also named as an accused in the case, was granted anticipatory bail by the Telangana High Court.

# Andhra Pradesh govt launches month-long drive to highlight GST 2.0 benefits

Amaravati: Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu has said that the TDP-led NDA government will undertake a month-long awareness campaign on 'GST 2.0' reforms to enlighten people about the benefits they stand to derive from lower prices through the recent restructuring of the indirect tax regime.The GST Council has approved a complete overhaul of the goods and services tax regime, slashing tax on several commonly used items, from hair oil to corn flakes and personal health and life insurance policies and umpteen others. Addressing the Assembly, the chief minister on Monday said the government will organise 65,000 meetings as part of this initiative."The state government decided to organise 65,000 meetings starting from Monday till the Diwali festival. Door-to-door campaigns will be taken up to bring awareness among people about how they are benefiting from the GST cut on essential commodities, household articles, medicines and various other articles," said Naidu.Observing that the campaign would also be organised across educational institutions, he called upon the MLAs and ministers to play an active role in this campaign.The CM said the reforms will benefit the country to the tune of Rs 2.25 lakh crore and Andhra Pradesh up to Rs 8,000 crore.Moreover, Naidu highlighted



that the GST reforms will help the state government achieve one family – one entrepreneur goal.According to Naidu, the MSME sector will get a major boost. The 'double engine sarkar' will achieve 'double engine growth' with the GST reforms, he added. Further, he underscored that the GST 2.0 reforms will strengthen the 'Make in India' programme and pave the way for the promotion of domestic production.He said the reforms will promote Indian brands in global markets and enable a self-reliant economy. The chief minister appealed to people to purchase Indian products and thereby become partners in Indian economic growth.He expressed hope that India will emerge as the number one economy by 2047 and Andhra Pradesh as the number one state in the country.Conveying Dasara and Diwali greetings to people, Naidu appealed to people to celebrate the festivals in a big way with the reduced prices and people-friendly GST reforms.Later, the CM gave a presentation to the House on the state of agriculture in the southern state, noting that Andhra Pradesh is a primary sector-driven economy where 62 per cent of the population depends on agriculture and the allied sector.With agriculture and allied activities contributing around 35 per cent to the state's economy, Naidu said it is double that of the national average of 18 per cent.Likewise, he highlighted that the service sector accounts for only 41 per cent of Andhra Pradesh's economy, whereas this metric stands at 55 per cent at the national level.The CM said animal husbandry sector contributed over Rs 1.95 lakh crore to the state's GSDP, followed by horticulture (Rs 1.7 lakh crore), fish and aquaculture (Rs 1.53 lakh crore), agriculture (Rs 65,765 crore) and forestry (Rs 10,126 crore).Despite occupying a mammoth 52 lakh hectares of land, Naidu said agriculture was contributing only Rs 65,765 crore, compared to horticulture occupying only 18.5 lakh hectares to contribute Rs 1.77 lakh crore and fish and aquaculture using only 2.3 lakh hectares of land to generate Rs 1.53 lakh crore GSDP.Underscoring that the higher the service sector more beneficial to a state monetarily, the CM drove home the message that all economies graduate from agriculture to industry and then ultimately to the service sector.

# Who Stopped Donald Trump and Melania's Escalator? UN Has the Answer



President Donald Trump broke from his prepared remarks at the United Nations on Tuesday to bemoan an inoperable escalator and a defective teleprompter, using the incidents to portray the global body as dysfunctional. "All I got from the United Nations was an escalator that on the way up stopped right in the middle," he mused, chopping the air with his hand. But it turns out the cause was closer to Trump.Stephane Dujarric, a spokesperson for the secretary-general, said a videographer from the US delegation who ran ahead of him triggered the stop mechanism at the top of the escalator."The safety mechanism is designed to prevent people or objects accidentally being caught and stuck in or pulled into the gearing," Dujarric said in a statement. "The videographer may have inadvertently triggered the safety function."As he began his speech, Trump also noted that the teleprompter wasn't working. He joked that whoever was running the teleprompter "is in big trouble." A UN official speaking on condition of anonymity because of the sensitivity of the issue contributed that one to his side as well, saying the White House was operating the teleprompter for the president. Regard less of the cause, it's not unusual for escalators at the UN to stop working, as staff and visitors know quite well. In recent months, UN offices in New York and Geneva have intermittently turned off elevators and escalators as part of steps to save money because of a "liquidity crisis" at the world body. That's due in part to delays in funding from the United States, which is the top donor of the world body.

## 71st National Film Awards: Rani Mukerji Helps Shah Rukh Khan with Medal, Fans Call It Pure Joy

At the 71st National Film Awards ceremony in Delhi, superstar Shah Rukh Khan faced a little trouble with his medal, and his friend and fellow awardee, Rani Mukerji, came to his rescue. A video capturing the moment has gone viral, delighting fans with the genuine camaraderie between the two stars. In the clip, Rani helps Shah Rukh detangle his medal and gently places it around his neck, even turning on her selfie camera to show him how it looks. The interaction, full of smiles and laughter, has been described by fans as pure joy wrapped in nostalgia.Shah Rukh and Rani both won their first National Awards this year. The ceremony also featured several off-stage candid moments that showcased the warmth and bond between the actors. Sitting alongside actor Vikrant Massey, the three admired their medals, with Shah Rukh needing a little help to get his right. Rani's gesture highlighted not just friendship but the innocence and happiness that come with receiving such a prestigious award, regardless of age.Fans on social media were quick to react to the adorable moment. Many noted that the interaction showed a childlike excitement, with one commenting, "They are acting like kids. A medal at any age feels different." Another wrote, "However famous or rich you become, a medal can turn you into a child." The heartfelt moment resonated with audiences, with users praising the genuine friendship and joy shared by the actors.At the 71st National Film Awards, Shah Rukh Khan was honored with the Best Actor award for his performance in Atlee's Jawan, while Rani Mukerji won Best Actress for Ashima Chibber's Mrs Chatterjee vs Norway. Vikrant Massey shared the Best Actor award for his role in 12th Fail. Legendary actor Mohanlal received the Dadasaheb Phalke Award for his lifelong contribution to Indian cinema, having acted across Malayalam, other South Indian languages, and Hindi films since his debut in 1980.

# Pakistan Should Focus On Restoring Economy If Done With Bombing Own People: India

India on Wednesday slammed Pakistan at the United Nations Human Rights Council (UNHRC) for "bombing their own people" in Khyber Pakhtun khwa.Indian diplomat Kshitij Tyagi criticised Pakistan for its actions, including exporting terrorism. He stated, "A delegation that epitomises the antithesis of this approach continues to abuse this forum with baseless and provocative statements against India."Tyagi's remarks followed a tragic incident in Pakistan's Khyber Pakhtunkhwa province. A Pakistani Air Force strike in Matre Dara village resulted in the deaths of at least 30 civilians, including women and children. Eyewitnesses described scenes of devastation, with burned vehicles, collapsed buildings, and bodies being retrieved from the rubble.India emphasised that the UNHRC's mandate should remain "universal, objective, and non-selective." The country cautioned against mandates targeting specific nations, arguing they create "perceptions of bias and selectivity."



Tyagi highlighted that focusing on a few countries' human rights issues diverts attention from global challenges.The Indian diplomat urged the Council to promote unity and constructive engagement rather than division. He stated, "Our collective efforts should foster unity and constructive engagement, not division." Tyagi also expressed concern over the proliferation of country-specific mandates within the Council.Tyagi stressed the importance of dialogue and cooperation for lasting progress. He said, "We firmly believe that lasting progress can only be achieved through dialogue, cooperation, and capacity-building- always with the consent of the State concerned." This approach aims to build consensus without politicisation.In his speech, Tyagi urged the UNHRC to focus on shared global challenges rather than narrow national interests. He emphasised that addressing these issues requires a forward-looking approach free from political bias. The diplomat called for channeling efforts into consensus-building during times of multiple global crises.The session highlighted India's concerns about Pakistan's actions both domestically and internationally. Tyagi's statements underscored India's call for a balanced approach at the UNHRC while criticising Pakistan's human rights violations and territorial ambitions.


# Trump Blames India For Russia-Ukraine war!

United States president to Donald Trump has pushed the blame on India and China for funding the war between Ukraine and Russia. Trump stated that India and China are purchasing green energy from Russia, which is being channeled to fund the war with Russia.Trump said China and India are the primary funders of the ongoing war by continuing to purchase Russian oil. But inexcusably, even NATO countries have not cut off much Russian energy and Russian energy products.As you know, I found out about two weeks ago, and I wasn't happy. They're funding the war against themselves. Who the hell ever heard of that one? In the event that Russia is not ready to make a deal to end the war, then the United States is fully prepared to impose a very strong round of powerful tariffs, which would stop the bloodshed, I believe, very quickly, Trump stated last night.For those tariffs to be effective, European nations, all of you are gathered here right now, would have to join us in adopting the exact same measures, he concluded .After having publicly stated that India is funding the war between Russia and Ukraine, Trump had earlier imposed 50% tariff on India for this very reason.It was added that more tariffs could be added in the near future if the countries do not stop purchasing green energy from Russia and subsequently fund more of their wars.

# Bala Krishna Steals Assembly Spotlight with Hilarious Remarks

A single joke can turn a serious room upside down, and that's exactly what happened at the Andhra Pradesh Legislative Assembly on Tuesday. Hindupur MLA and actor Nandamuri Balakrishna brought laughter to the TDLP office with his quick wit, making a normal break session unforgettable. The room, usually filled with official talks, echoed with laughter as everyone enjoyed his humor.During the break, Balakrishna mingled with ministers and MLAs. Many wanted selfies with him, and when MLC Kavali Greeshma, entering the Legislative Council for the first time, said, "Bless me, uncle," Balakrishna replied instantly, "No uncle… Only Balayya!" The comment had everyone laughing, and the moment quickly became the highlight of the day.The discussion then moved to movies. Balakrishna was asked about his upcoming film Akhanda-2. He shared that his younger brother Pawan Kalyan's film will release on September 25 and wished it success. He also confirmed that Akhanda-2, directed by Boyapati, is set to release on December 5 as a Pan India film, creating excitement among fans and party members alike.Ministers also suggested that Balakrishna become the brand ambassador for Araku Coffee. He responded positively, and party sources said an official announcement could come soon. With his humor, film updates, and friendly interaction, Balakrishna once again became the center of attention at the TDLP office. His presence turned a routine session into a lively, cheerful gathering, showing how his charm and wit can light up any room.







# శ్రీలంకపై పాక్ ఘన విజయం.. ఫైనల్ ఆశలు సజీవం!



ఆసియా కప్ 2025 టోర్నీలో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. శ్రీలంకతో మంగళవారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పాకిస్థాన్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఫైనల్ అవకాశాలను పాకిస్థాన్ సజీవంగా ఉంచుకుంది. మరోవైపు శ్రీలంక ఫైనల్ అవకాశాలు సన్నగిల్లాయి. అద్భుతం జరిగితే తప్పా ఆ జట్టు టోర్నీలో ముందుడుగు వేయలేదు. హుస్సేన్ తలత్(2/18, 32 నాటౌట్) ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పాకిస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేసింది. కామిందు మెండిస్(44 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ చరిత్ అసలంక(20)తో పాటు కుశాల్ మెండిస్(0), దసన్ షనక(0), పాతుమ్ నిస్సంక(8) తీవ్రంగా నిరాశపర్చారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది(3/28) మూడు వికెట్లు తీయగా.. హరీస్ రౌఫ్(2/37), హుస్సేన్ తలత్(2/18) రెండేసి వికెట్లు పడగొట్టారు. అబ్రర్ అహ్మద్ ఒక వికెట్ తీసాడు. అనంతరం పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 138 పరుగులు చేసి 12 బంతులు మిగిలి ఉండగానే గెలుపొందింది. హుస్సేన్ తలత్(30 బంతుల్లో 4 ఫోర్లతో 32 నాటౌట్), మహహ్మద్ నవాజ్(24 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 38 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. శ్రీలంక బౌలర్లలో మహీష తీక్షణ(2/24), వానిందు హసరంగా (2/27) రెండేసి వికెట్లు తీయగా.. దుష్మంత్ చమీరా(1/31) ఒక వికెట్ పడగొట్టాడు.

# అమెరికా క్రికెట్‌పై ఐసీసీ వేటు!

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలు,దాని ప్రభావాలు, భవిష్యత్తుల్లో యూఎస్ఏ క్రికెట్‌కు ఎదురయ్యే సవాళ్ల గురించి తెలుసుకుందాం. ఐసీసీ తమ ప్రకటనలో ఈ సస్పెన్షన్‌కు గల పలు ప్రధాన కారణాలను స్పష్టం చేసింది. అమెరికా క్రికెట్ సంస్థ తమ సభ్యత్వ బాధ్యతలను నియమాలను సరిగా పాటించడంలో పదే పదే విఫలమైంది. ఒక పటిష్టమైన పాలనా వ్యవస్థను రూపొందించుకోవడంలో విఫలం కావడం ఈ నిర్ణయానికి ముఖ్యం కారణం. అమెరికా క్రికెట్ యునైటెడ్ స్టేట్స్ ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ నుండి నేషనల్ గవర్నింగ్ బాడీ హోదా పొందలేకపోయింది. ఇది ఒక జాతీయ క్రీడా సంస్థకు తప్పనిసరి. అమెరికా క్రికెట్ తీసుకున్న కొన్ని చర్యలు అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ క్రికెట్ క్రీడకు చెడ్డపేరు తెచ్చిపెట్టాయి. ఇది కూడా సస్పెన్షన్‌కు ఒక ప్రధాన కారణం. ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐసీసీ ఒక సంవత్సరం గడువు ఇచ్చినా, అమెరికా క్రికెట్ దాన్ని పాటించలేకపోయింది. అందుక, ఈ క్రీడ దీర్ఘకాల ప్రయోజనాలను కాపాడేందుకు సస్పెన్షన్ తప్పనిసరైందని ఐసీసీ పేర్కొంది. ఈ సస్పెన్షన్ అమెరికా జాతీయ జట్ల ఆటగాళ్లను ప్రభావితం చేయకుండా ఐసీసీ చర్యలు తీసుకుంది. అమెరికా పురుషుల, మహిళల జట్లు యథావిధిగా ఐసీసీ టోర్నమెంట్లలో పాల్గొనడానికి అనుమతించింది. దీనితో పాటు లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చాలనే ప్రయత్నాలు సజావుగా సాగేలా చూడటానికి కూడా ఐసీసీ హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి జాతీయ జట్ల నిర్వహణ, పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ఐసీసీ లేదా దాని ప్రతినిధులు పర్యవేక్షిస్తారు. దీని వల్ల ఆటగాళ్లకు మద్దతు లభించడంతో పాటు భవిష్యత్తు టోర్నమెంట్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సన్నాహాలు చేసుకోవచ్చు. అమెరికా క్రికెట్ తమ సభ్యత్వాన్ని తిరిగి పొందడానికి ఐసీసీ ఓ మార్గాన్ని చూపించింది. దీని కోసం ఒక సాధారణీకరణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ అమెరికా క్రికెట్‌తో కలిసి పనిచేసి, పాలనాపరమైన, ఆర్థికపరమైన, నియమ నిబంధనలకు సంబంధించిన సంస్కరణలను అమలు చేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఈ సంస్కరణలు ఎంతవరకు పురోగతి సాధించాయో కూడా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీ సూచనలను అమలు చేసి ఐసీసీకి సంతృప్తి కలిగేలా సంస్కరణలు చేపడితేనే అమెరికా క్రికెట్ సభ్యత్వం తిరిగి పునరుద్ధరించబడుతుంది. అమెరికాలో క్రికెట్‌కు సంబంధించిన వివాదాలు ఇదే మొదటి సారి కాదు. గతంలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా క్రికెట్ అసోసియేషన్ సంస్థను కూడా ఇదే తరహా పాలనా వైఫల్యాల కారణంగా 2017లో ఐసీసీ బహిష్కరించింది. దాని స్థానంలో అమెరికా క్రికెట్ ఏర్పడింది. 2024లో వెస్టిండీస్‌తో కలిసి టీ20 ప్రపంచ కప్ ను విజయవంతంగా నిర్వహించినప్పటికీ.. అమెరికా క్రికెట్ బోర్డు తమ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోలేకపోయింది. గత సంవత్సరం ఐసీసీ వార్షిక సమావేశంలో దీనికి ఒక ఏడాది గడువు ఇచ్చినా.. ఆ గడువు ముగియడంతో ఈ సస్పెన్షన్ నిర్ణయం తప్పనిసరైంది. ఈ తాజా పరిణామం అమెరికాలో క్రికెట్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది.

# అనాధాశ్రమంలో కళ్యాణి ప్రియదర్శన్.. రూమర్స్ పై స్పందించిన హీరోయిన్!

కళ్యాణి ప్రియదర్శన్.. మలయాళ బ్యూటీగా ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. తాజాగా తొలిసారి ఇండియన్ బాక్స్ ఆఫీస్ వద్ద లేడీ సూపర్ హీరో కాన్సెప్ట్ తో సినిమా చేసి రికార్డు సృష్టించింది. 'లోక చాప్టర్ 1 : చంద్ర'అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఊహించని విధంగా అతి తక్కువ సమయంలోనే రూ.100 కోట్ల క్లబ్ లో చేరి మలయాళ సినీ ఇండస్ట్రీకి మరింత గుర్తింపును అందించింది. ఇదే చిత్రాన్ని తెలుగులో కొత్తలోక అంటూ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇటు తెలుగులో కూడా ఊహించని రెస్పాన్స్ దక్కించుకుంటుంది ఈ సినిమా. ముఖ్యంగా అభిమానులు, సినీ ప్రియులు సోషల్ మీడియా వేదికగా కళ్యాణి ప్రియదర్శన్ నటనను పొగుడుతూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదిలా ఉండగా మరొకవైపు పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటున్న ఈమె ఎన్నో విషయాలను పంచుకుంటున్న విషయం తెలిసిందే. అయితే అందులో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి కళ్యాణిపై ఒక సినీ వెబ్సైట్ పోస్ట్ పెట్టగా.. అది కాస్త వైరల్ అయింది. దీంతో నిజంగానే కళ్యాణి ప్రియదర్శన్ అనాధాశ్రమంలో ఉన్నారా? వారి తల్లిదండ్రులు ఏమయ్యారు? అంటూ పలు వార్తలు వైరల్ అయ్యాయి. అయితే ఈ వార్తలు కాస్త బాగా వ్యాపించడంతో తాజాగా దానిని ఖండించింది కళ్యాణి ప్రియదర్శన్. కళ్యాణి ప్రియదర్శిని మాట్లాడుతూ.. "జీవితం అంటే ఏంటో మాకు తెలియాలన్న ఉద్దేశంతోనే మా పేరెంట్స్ నన్ను, నా సోదరుడిని వియత్నాంలోని అనాధాశ్రమంలో వారం పాటు ఉంచారు. అదో గొప్ప అనుభవం.. జీవితాంతం గుర్తుండిపోయే పాఠం " అని నేను చెప్పినట్లుగా సదరు వెబ్సైటు పోస్టు పెట్టింది. "అయితే ఈ మాట నేనెప్పుడూ అనలేదు.. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు చెయ్యకండి" అంటూ విజ్ఞప్తి చేసింది. మొత్తానికి అయితే తమ్ముడు తో కలిసి అనాధాశ్రమంలో గడిపింది అంటూ వస్తున్న వార్తలపై స్పందించి చెక్ పెట్టింది కళ్యాణి ప్రియదర్శన్. కొత్తలోక సినిమా విషయానికి వస్తే.. ఫాంటసీ నేపథ్యంలో లేడీ సూపర్ హీరో కాన్సెప్ట్ తో వచ్చిన ఈ చిత్రానికి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. దుల్కర్ సల్మాన్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరించారు ..ఆగస్టు 28న విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు సుమారుగా రూ.270 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసింది. మలయాళ సినీ పరిశ్రమలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించింది. ఇక ఇప్పటికీ కూడా ఈ సినిమా ఇంకా థియేటర్లలోనే నడుస్తూ ఉండడం గమనార్హం. ముఖ్యంగా దసరా సెలవులను క్యాష్ చేసుకోవడానికి ఈ సినిమాను ఇంకా థియేటర్లలోనే కొనసాగిస్తున్నారు. అంతేకాదు ఇప్పట్లో ఓటీటీలోకి రాదు అని నిర్మాత దుల్కర్ సల్మాన్ కూడా క్లారిటీ ఇచ్చారు. కళ్యాణి ప్రియదర్శన్ విషయానికి వస్తే.. తెలుగులో తొలిసారి హలో సినిమాతో తన నటన ప్రయాణాన్ని మొదలు పెట్టింది. ఆ తర్వాత చిత్రలహరి సినిమాలో మెరిసిన ఈమె అనూహ్యంగా తెలుగు తెరకు దూరమై మలయాళంలోనే సినిమాలు చేస్తూ ఉండిపోయింది. ఇప్పుడు చాలా రోజుల తర్వాత కొత్తలోక అంటూ మళ్ళీ తెలుగు ప్రేక్షకులను పలకరించింది.

# ఆ ఒక్కటీ తప్పా కియారా ఖాళీ!

భూల్ భూలయ్య2 తర్వాత కియారా అద్వాణీ సక్సెస్ కి దూరమైంది. ఆ తర్వాత నటించిన జిగ్గజియో,గోవింద్ నామ్ మేరా,గేమ్ ఛేంజర్, రీసెంట్ రిలీజ్ వార్ 2 కూడా ఫ్లాప్ ఖాతాల్లోనే పడ్డాయి. టాలీవుడ్ నుంచి రిలీజ్ అయిన గేమ్ ఛేంజర్ పై చాలా ఆశలు పెట్టుకుంది కానీ పనవ్వలేదు. హిట్ తో టాలీవుడ్ లో బిజీ అవ్వాలనుకుంది? కానీ వైఫల్యం మళ్లీ వెనక్కి నెట్టింది. కనీసం వార్ 2 తోనైనా బ్యాలెన్స్ చేద్దామంటే? ఆ సినిమా కూడా తీవ్ర నిరాశనే మిగిల్చింది. మరి ఇప్పుడు కియారా చేతిలో ఎన్ని సినిమాలున్నాయి? అంటే ఒకే ఒక్క చిత్రం కనిపిస్తోంది. అదే కన్నడ చిత్రం %-%టాక్సిక్%-%. యశ్ కథానాయకుడిగా తెరకెక్కుతోన్న సినిమా పాన్ ఇండియాలో రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమాలో కియారా పాత్ర ఇంపార్టెన్స్ ఎంత? అన్నది ఆసక్తికరం. ఈ చిత్రంలో

చాలా మంద తారాగణం ఉంది. నయనతార, తారా సుతారియా, హ్యూమా ఖురేషీ లాంటి అందమైన భామలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో యశ్ కి జోడీగా ఎవరు నటిస్తున్నారు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఆ ఛాన్స్ నయన్ అందు కుందా? కియారాకి వచ్చిందా? వీరిద్దరు గాక మిగతా వాళ్లలో ఎవరైనా ఉన్నారా? అన్న లేకపోలేదు. మరోవైపు టాక్సికక్ పై ఏమంత గొప్పగా బజ్ లేదు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు రోటీన్ గా ఉన్నాయి. మేకింగ్ పరంగానూ కొత్తగా అనిపించలేదనే విమర్శ వ్యక్తమవుతోంది. మరోవైపు ఇప్పటి వరకూ సంగం షూటింగ్ కూడా పూర్తవ్వలేదు. రిలీజ్ కు చాలా సమయం పడు తుంది? అన్నది నెగివిటీని తీసుకొస్తుంది. ఇలాంటి సన్నివేశం ఉన్న చిత్రంలో కియారా భాగమవ్వడం..బాలీవుడ్ లో కొత్త చిత్రాలు వేటికి కమిట్ అవ్వకపోవడంతో ఆందోళన కరంగా మారింది. అలాగే గత ఏడాది ఒక్క సినిమాతో కూడా ప్రేక్షకుల మధ్యలో లేదు. మరి ఈ ఫేజ్ ని దాటి కియారా కొత్త అవకాశాలు ఎలా అందుకుంటుంది? అన్నది చూడాలి. ప్రస్తుతం కియారా టాక్సిక్ చిత్రీకరణతో పాటు, కుటుంబానికే పరిమితమైంది. తాజాగా బెంగుళూరులో కొత్త షెడ్యూల్ అక్టోబర్ నుంచి మొదలవుతుండటంతో హాజరు కానుంది. ఇది లాంగ్ షెడ్యూల్. ఇందులో యశ్-కియారాలపై కొన్ని కాంబినేషన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. మరి ఈ సినిమా చిత్రీకరణ ముగిసే లోపు కియారా కొత్త ఛాన్సులేవైనా అందుకుంటా? అన్నది చూడాలి.

# మహేష్‌కి మ్యాచ్ అయ్యే బొమ్మ..!

టాలీవుడ్ స్టార్స్ అంతా కూడా భారీ సినిమాలతో పాన్ ఇండియా పాన్ వరల్డ్ రిలీజ్ అంటున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఓజీ తో తన స్టైలిష్ యాక్షన్ సినిమాతో వస్తున్నారు. సుజిత్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఓజీ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. ఐతే ఇప్పటికే ఎన్ టీ ఆర్, రాం చరణ్, అల్లు అర్జున్, ప్రభాస్ ఇలా అందరు పాన్ ఇండియా సినిమాలతో వారి ఇమేజ్ కి తగిన సినిమాలు చేస్తున్నారు. ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఓజీతో తన రేంజ్ సినిమాతో వస్తున్నారు. ఐతే టాలీవుడ్ స్టార్స్ లో మహేష్ ఒక్కడే ఇప్పటివరకు పాన్ ఇండియా రిలీజ్ సినిమా చేయలేదు. అఫ్కోర్స్ ప్రస్తుతం రాజమౌళితో చేస్తున్న సినిమా ఉంది. కానీ స్టార్స్ తమ ఇమేజ్ కి తగిన సినిమాలు.. తమ రేంజ్ పెంచుకునే సినిమాలను చేస్తున్నారు. కానీ రాజమౌళి సినిమా ముందు వరకు మహేష్ సోషల్ మెసేజ్ సినిమాలు చేస్తూ వచ్చాడు. డిఫరెంట్ కంటెంట్ తో కమర్షియల్ సినిమాలు చేయడం మంచిదే కానీ స్టార్ ఖలేజా తెలియాలంటే వాళ్ల ఇమేజ్ కి మ్యాచ్ అయ్యే ఒక భారీ బొమ్మ పడాల్సిందే. మహేష్ కి ఆల్రెడీ రాజమౌళితో సినిమా అలాంటి ప్రాజెక్టే.. అదే కాదు ఆ నెక్ట్స్ కూడా మహేష్ అలాంటి సినిమాలే చేయాల్సి ఉంటుంది. టాలీవుడ్ లో మోస్ట్ ఫ్యాన్ బేస్ ఉన్న వారిలో మహేష్ ఒకడు.. కాబట్టి మహేష్ కూడా తన రేంజ్ కి తగిన సినిమాలు చేస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. మహేష్ కేవలం తెలుగు సినిమాలు చేసే నేషనల్ వైడ్ గా ఫాలోయింగ్ తెచ్చుకున్నాడు. వాణిజ్య ప్రకటనల్లో కూడా మహేష్ ఎక్కువ క్రేజ్ తెచ్చుకున్నాడు. సినిమాల పరంగా తన రేంజ్ పెంచుకోవాలని ఎప్పుడు ప్రయత్నించలేదు. అంతకుముందు బాలీవుడ్ సినిమాలు చేయరా అంటే దే కాంట్ ఎఫర్డ్ మీ అని చెప్పాడు. కానీ ఇప్పుడు తెలుగు సినిమానే పాన్ ఇండియా రిలీజ్ లు అవుతున్నాయి. సంచలనాలు సృష్టిస్తున్నాయి కాబట్టి తెలుగు దర్శకులతోనే మహేష్ పాన్ ఇండియా సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. రాజమౌళి సినిమా తర్వాత మహేష్ సందీప్ వంగ, సుకుమార్ ఇలా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా రేంజ్ లో సక్సెస్ అందుకుంటున్న డైరెక్టర్స్ తో పనిచేస్తారని తెలుస్తుంది. సూపర్ స్టార్ మహేష్ రాజమౌళి సినిమా తర్వాత తన నెక్ట్స్ స్టెప్ కచ్చితంగా ఫ్యాన్స్ అందరినీ సర్ ప్రైజ్ చేసేలా ఉంటుందని తెలుస్తుంది. ఎస్.ఎస్.ఎం.బి 29 సినిమా రిలీజ్ తర్వాత కచ్చితంగా బాలీవుడ్ డైరెక్టర్స్ సైతం మహేష్ తో సినిమాకు సిద్ధమవుతారని చెప్పొచ్చు.

# దానయ్యకు మళ్లీ లక్ కలిసొస్తుందా?

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య గురించి అందరికీ తెలిసిందే. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో సక్సెస్ ఫుల్ జర్నీని కొనసాగిస్తున్నారు. 33 ఏళ్ల క్రితం రిలీజ్ అయిన జంబలకిడి పంబ మూవీతో కెరీర్ స్టార్ట్ చేసిన ఆయన.. ఇప్పటి వరకు డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై జులాయి, కెమెరామెన్ గంగతో రాంబాబు సహా ఎన్నో సినిమాలు తీశారు. చివరగా ఆర్ఆర్ఆర్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకున్నారు. ఆస్కార్ లెవెల్ లో కూడా ఆ సినిమా అదరగొట్టింది. అయితే ఆర్ఆర్ఆర్ మూవీతో దానయ్య.. భారీ లాభాలను అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా సినిమా ఓ రేంజ్ లో అలరించడంతో.. తాను పెట్టిన బడ్జెట్ కు మించిన ప్రాఫిట్స్ ను సాధించారు. అలా ఆర్ఆర్ఆర్ మూవీ విషయంలో దానయ్యకు లక్ బాగా కలిసొచ్చింది. అయితే ఇప్పుడు ఆయన మరికొన్ని గంటల్లో ఓజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించగా.. సుజీత్ దర్శకత్వం వహించారు. తన బ్యానర్ పై కొడుకుతో కలిసి దానయ్య గ్రాండ్ గా నిర్మించారు. ఇప్పుడు ఓజీ మూవీకి కూడా దానయ్యకు లక్ కలిసొస్తుందా.. మళ్లీ ఆర్ఆర్ఆర్ తో వచ్చిన లాభాలను అందుకుంటారా లేదా అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే ఓజీని సుమారు రూ.200 కోట్ల బడ్జెట్ తో నిర్మించినట్లు టాక్ వినిపిస్తోంది. రెమ్యూనరేషన్లు రూ.100 కోట్లు కాగా.. నిర్మాణ, ప్రమోషన్ల ఖర్చు రూ.100 కోట్లు అవ్వొచ్చని టాక్. అయితే ఇప్పటికీ ఓజీ బిజినెస్ అద్భుతంగా జరిగినట్లు తెలుస్తోంది. నాన్- థియేట్రికల్ రైట్స్ ను రూ.113 కోట్లకు అమ్మినట్లు సమాచారం. వరల్డ్ వైడ్ గా థియేట్రికల్ హక్కులను రూ. 180 కోట్లకు పైగా సేల్ చేసినట్లు టాక్. దీంతో మొత్తంగా దాదాపు రూ. 300 కోట్లు వసూలు చేసింది. బడ్జెట్ కన్నా ఎక్కువ మొత్తంలో ఇప్పటికే వచ్చినట్లే!దీంతో ఇప్పుడు కూడా దానయ్యకు ఓజీ మూవీకి గాను లక్ కలిసొచ్చినట్టు కనిపిస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే సేఫ్ జోన్ లో ఉన్నారని.. సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షమేనని అంటున్నారు. మళ్లీ ఆర్ఆర్ఆర్ కు వచ్చినట్లే లాభాలు అందుకుంటారని అంచనా వేస్తున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM